విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 08 నవంబరు 2024 8 పేజీలు

బతుకుతెరువు కోసం
భూ పోరాటాలు

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: దేశంలో పుట్టిన ప్రతి పేదవానికి కనీస అవసరాలైన తింటానికి తిండి, కట్టుకోవటానికి బట్ట, ఉండటానికి ఇల్లు పాలకులే విధిగా కల్పించాలని మన రాజ్యాంగం నిర్దేశించినా పాలకులు పట్టించుకోని పరిస్థితుల్లో నిరుపేదలే తిరగబడి ఉద్యమాలతో సాధించుకోవాల్సిన అనివార్య పరిస్థితులు మన దేశంలో ఉన్నాయని సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు నిరుపేదలను సమైఖ్యపరచి ప్రత్యక్ష భూ ఆక్రమణోద్యమాలను నిర్వహిస్తూ సాధించి పెడ్తున్నాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్. కోటేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం, కొత్తూరు తాడేపల్లిలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు లావూరి తిరుపతమ్మ అధ్యక్షతన గురువారం జరిగిన మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తల సమాశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యవసాయాధారిత మన దేశంలో వ్యవసాయ భూమిలేని ప్రతి నిరుపేదకు కనీసం ఒక హెక్టారు సాగుభూమి దక్కినప్పుడే పేదరికాన్ని కొంతమేర అధిగమించగల్గుతారని చెప్పారు. పాలకులు గత ఎనిమిది దశాబ్దాలుగా పట్టించుకోకపోవటంతో -మిగతా 2 లో ...

రిక్షా నీళ్ల పీపాలు
కొనసాగించాలి

సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో రిక్షా నీళ్ళ పీపాలను యధాతధంగా కొనసాగించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. నీటి పీపాలకు నీరు నిలుపుదల చేసిన కారణంగా రిక్షా పీపాల హాకర్స్ గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా నీటినీ రిక్షా బండి ద్వారా వివిధ ప్రాంతాలకు అవసరమైన వారికి అందజేస్తూ వారు ఇచ్చే చిన్న మొత్తం తీసుకుని జీవనాలను కొనసాగిస్తున్న వారికి వారం రోజుల నుంచి నీటి సరఫరాను నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు. అప్పటి నుంచి అధికారులతో చర్చలు జరిపి వారు అడిగిన పత్రాలన్ని సమర్పించడం -మిగతా 2 లో ...

నేడు విద్యుత్ సౌధ ఎదుట ఆటో కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజలపై మోపిన రూ. 18 వేల కోట్ల ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని, ఆటో కార్మికులకు వరద సాయాన్ని 25వేలకు పెంచాలని కోరుతూ విజయవాడ ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గుణదల విద్యుత్ సౌధ ఎదుట ఆటో కార్మికుల -మిగతా 2 లో ...

నిత్యావసరాల కొరత సృష్టిస్తే చర్యలు

కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లాలో ప్రజలకు ఇబ్బంది కలిగే విదంగా నిత్యావసర సరుకులు దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టిస్తే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ -మిగతా 2 లో ...

ప్రజలపై విద్యుత్ భారం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కూటమి అధికారంలోకి వస్తే ప్రజలపై ఎలాంటి భారాలు వేయమని, ప్రజలపై భారంగా ఉన్న వాటిని తగ్గిస్తామని చెప్పి గద్దె నెక్కిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఐదు నెలలు గడకముందే ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని, దీనిలో భాగంగా రాష్ట్ర ప్రజలపై రూ.రూ. 17వేల కోట్లు బాదుడు బాదటం దారుణమని సీపీఐ నగర కార్యదర్శి జీ.కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని -మిగతా 2 లో ...

ఎలక్ట్రానిక్ వ్యర్ధాలతో
పర్యావరణానికి ముప్పు

-గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-మంగళగిరి : ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో(ఈ-వేస్ట్) పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, వీటివల్ల ఎదురయ్యే అనర్ధాల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు యువత నడుం బిగించాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రముఖ సెల్‌ఫోన్ తయారీ కంపెనీ ఒప్పో ఇండియాతో కలిసి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ గురువారం ఈ-వేస్ట్ ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించింది. పలు పాఠశాలల విద్యార్థులతో పాటు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు సదస్సుకు హాజరయ్యారు. దృశ్యమాధ్యమ -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

బతుకుతెరువు కోసం భూ పోరాటాలు

సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహించిన భూ పోరాటాల వల్ల లక్షలాది ఎకరాలు పేదల భుక్తంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ భూ పోరాటాలు మరింత ఉధృతంగా ముందుకు సాగుతూనే ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీహెచ్.దుర్గాకోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పె నరసింహారావు, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు భూక్యా దేశ్యలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అజ్మీర బాలాజీ, భూక్యా అమ్రియ, ఇళ్ల పుల్లారావు, తుపాకుల రాయప్ప, కంపా హనుమంతరావు, జాటావతు పెదబాలోజీ, సాంబయ్య, బాలకోటయ్య తదితరులు నాయకత్వం వహించారు.

రిక్షా నీళ్ల పీపాలు కొనసాగించాలి

జరిగిందన్నారు. అనంతరం కమిషనర్ పులి శ్రీనివాసులును కలిసి జరిగిన విషయాలను తెలియజేయగా స్పందించిన కమిషనర్ తాత్కాలికంగా నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. గతంలో రెండు నెలల క్రితం నీటిని నిలుపుదల చేసినప్పుడు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవిలను కలవడంతో నీళ్ల బండ్ల హాకర్స్‌కు నీరు ఆపవద్దని చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. అయినప్పటికీ మరల నీటిని నిలుపుదల చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మరల ఆందోళన చేయాల్సిన అవసరం రావడం దురదృష్టకరమని అన్నారు. హాకర్లకు కార్డులు ఇచ్చి నియమనిబంధనలు, వారికి సర్టిఫికెట్ ఇద్దామని కమిషనర్ తెలియజేశారని, అలాగే నీటి సరఫరాకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. నీటి సరఫరాకు సహకరించిన అధికారులకు మాల్యాద్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర వాటర్ హాకర్స్ యూనియన్ నాయకులు వెంకటరత్నం, నారాయణ, సురేష్, అంజిబాబు, బలరాం, బాబురావు, వెంకటేశ్వర్లు, రవీంద్ర, శీను, లక్ష్మి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు

పద్ధతిలో వీడియో సందేశాన్ని పంపిన కలెక్టర్ నాగలక్ష్మి ఈ వేస్ట్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, ఏపీ ఎస్ఆర్ఎం, ఒప్పో కంపెనీల చొరవను ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు సమస్యను పరిష్కరించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఒప్పో ఇండియా కంపెనీ ప్రజా వ్యవహారాల విభాగం అధిపతి రాకేశ్ భరద్వాజ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సెల్‌ఫోన్ల తయారీలో రెండో స్థానంలో ఉన్న భారత్ ఈ-వేస్ట్ రీసైక్లింగ్‌లో వెనుకబడి ఉన్నామన్నారు. సదస్సు తదనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రాకేశ్ భరద్వాజ్ పలు వివరాలను వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఒప్పో కంపెనీ రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనే మూడు సూత్రాలను పాటిస్తుందన్నారు. ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఎక్కువ కాలం మన్నే సెల్ ఛార్జర్లు, ఇతరత్రా గాడ్జెట్లను తయారు చేస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 50 మిలియన్ టన్నుల ఈ వేస్ట్ పేరుకుపోతుందని, దీన్ని ఎప్పటికప్పుడు తగ్గించకపోతే పర్యావరణానికి ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదారు విద్యా సంస్థలతో కలిసి ప్రజల్లో ఈ వేస్ట్ అవగాహనకు కృషి చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ భరద్వాజ్ శివకుమారన్, డీన్ డాక్టర్ సీవీ టామి, ఎన్విరాన్‌మెంట్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ రంగభాష్యం, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ డెబ్లినా దుత్త ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ సేకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఖజానా పెట్టెను ప్రారంభించారు. ఈ వేస్ట్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన దృశ్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది.

నేడు విద్యుత్ సౌధ ఎదుట ఆటో కార్మికులు ధర్నా

నిరసన తెలపనున్నట్లు విజయవాడ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గుడెల జనార్ధన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, రాష్ట్ర ఆటో వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి పాల్గొంటారని పేర్కొన్నారు. ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ప్రజలపై విద్యుత్ భారం

కోరుతూ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో కృష్ణలంక రాణీగారితోటలోని సబ్ స్టేషన్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. పెంచిన విద్యుత్ బిల్లులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో 9 సార్లు వివిధ రూపాల్లో రూ.35వేల కోట్లు విద్యుత్ భారం వేశారని తాము(కూటమి) అధికారంలోకి వస్తే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. కాని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడవకముందే వివిధ రూపాల్లో రూ.17కోట్లు చెంచుతున్నారన్నారు. దీనిలో భాగంగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషనర్ సిఫార్సు మేరకు ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.6072 కోట్లు ప్రజలపై భారం వేసిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో మిగులు నిదులు కేటాయించటంతో పాటు పెంచిన విద్యుత్ చార్జీలను ప్రభుత్వమే భరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అప్పులు, నిదులు కోసం ప్రజలపై కూటమి ప్రభుత్వం భారాలు వేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. కొత్త ప్రాంతాల్లో విద్యుత్ పోల్సు వేస్తే అందుకు ఫిక్స్‌డ్ చార్జీలు విదిస్తారని కాని ఎక్కడా ఒక్క పోల్ కూడా వేయకుండా వేలాది కోట్లు రూపాయిలు ఫిక్స్‌డ్ ఛార్జీలు పేరుతో బాదటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుడు వినియోగించిన విద్యుత్ చార్జీలకు, అదనపు చార్జీలకు పొంతనలేకుండా ఉందన్నారు. వినియోగించిన విద్యుత్ కంటే రెట్టింపు అదనపు చార్జీలు విద్యుత్ బిల్లుల్లో ఉండటం దారుణమ న్నారు. ప్రజలకు అర్థం కాని రీతిలో వివిధ రూపాల్లో భారం వేసి ప్రజలను దోచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు పంచదర్ల దుర్గాంబ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట, హామీలకు కట్టుబడకుండా ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న భారాలతో సామాన్యులు జీవించే పరిస్థితి కనిపించటంలేదన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రాఘవులు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉండగా బాదుడే బాదుడంటూ గగ్గోలు పెట్టిన టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం కంటే బిన్నమేమీ కాని రీతిలో ప్రజలపై విద్యుత్ భారాలు వేస్తోందన్నారు. ప్రజలపై వేస్తున్న భారాలపై కమ్యూనిస్టు పార్టీలు పోరాటానికి ఎక్కడిక్కడ ప్రజలు, శ్రామికులు, కార్మికులు పోరాటం ఉండాలన్నారు. ఏనుగును అంకుశంతో పొడిస్తేనా చలనం కలగదని ఈ పాలను కూడా పోరాటాలనే అంకుశంతో పొడిస్తేనా మనపై భారాలు వేయరని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమంలో సీపీఐ 17వ డివిజన్ కార్యదర్శి సయ్యద్.సుభానీ, సీపీఐ 18వ.డివిజన్ సహాయ కార్యదర్శులు కూరాకుల స్టాలిన్, గుంజు క్రాంతికుమార్ డివిజన్ మహిళా సమాఖ్య గౌరవాధ్యక్షురాలు సంగుల విజయ కుమారి, డివిజన్ మహిళా సమాఖ్య నాయకులు కూరాకుల శకుంతల, డివిజన్ అధ్యక్షులు షూక్ నజీర్, బ్రాంచి కమిటీ సభ్యులు మేడబోయిన విజయరావు, మహంకాళి జగన్నాధం, పార్టీ సభ్యులు, 17వ డివిజన్ సహాయ కార్యదర్శి తోటి ప్రవీణ్, డివిజన్ కోశాధికారి అర్జున్, బ్రాంచి కమిటీ సభ్యులు పొట్లూరి సూరిబాబు, కుంభా దుర్గారావు, వెంకటేశ్వరరావు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

నిత్యావసరాల కొరత సృష్టిస్తే చర్యలు

వ్యాపారస్తులను హెచ్చరించారు. జిల్లాకలెక్టర్ ఛాంబర్‌లో గురువారం జిల్లా స్థాయి ధరల పర్యవేక్షణ నియంత్రణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కందిపప్పు, బియ్యం, సన్‌ఫ్లవర్ ఆయిల్, పామాయిల్, టమోట, ఉల్లిగడ్డలు తదితర నిత్యావసర వస్తువులు బహిరంగ మార్కెట్‌లో, రైతుబజార్లో ఎలా ఉన్నాయని వివరాలను సంబంధిత అధికారులనడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరక మేరకు నిత్యవసర సరుకులను ప్రజలకు విక్రయించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఎలాంటి తేడా వచ్చినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో రాజీ పడరాదన్నారు. అక్రమంగా నిల్వ ఉంచిన కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయించాలని చూస్తే ఉపేక్షించేది లేదని, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడరాదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నిత్యావసర సరుకులు అందించాలని సూచించారు. ప్రస్తుతం ప్రత్యేక కౌంటర్ల ద్వారా వినియోగదారులకు విక్రయిస్తున్నట్లు గా సూపర్ మార్కెట్లు, హోల్‌సేల్ దుకాణాల్లో కూడా ప్రత్యేక కౌంటర్లు తెరచి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు నిత్యవసర సరుకులు వినియోగదారులకు విక్రయించాలన్నారు. దుకాణాలను తనిఖీ చేసి తూకంలోకాని, నాణ్యతలో కాని తేడాలను గమనించాలని కలెక్టర్ తూనికలు, కొలతల అధికారికి సూచించారు. ప్రస్తుతం రైతుబజారులో కిలో టమాటాలు 30రూపాయలు ఉల్లి కర్నూలు రకం 33, సోలాపూర్ రకం 42 రూపాయల చొప్పున విక్రయిస్తున్నామని, మార్కెటింగ్ ఏడి నిత్యానందం కలెక్టర్‌కు వివరించారు. బహిరంగ మార్కెట్‌లో ఉల్లి కర్నూల్ రకం 38, సోలాపూర్ రకం కిలో 52కు విక్రయించడం జరుగుతుందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మార్కెటింగ్ శాఖ ఏడి. నిత్యానందం, సిటిఐ వి. వెంకటేశ్వరరావు, తూనికలు, కొలతలు సహాయ అధికారి రాజేంద్రప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్, రైస్ మిల్లర్ల, రైతు సంఘాల హోల్ సేల్ రిటైల్ సంఘాల ప్రతినిదులు, బియ్యం, చక్కెర గోదుమలు, వంటనూనెలు, ధన్యం వ్యాపారస్తులు పాల్గొన్నారు.

దీపం -2 పథకంలో సందేహాలకు టోల్‌ఫ్రీ నెం.1967

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ దీపం-2 పథకం వినియోగంపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ పథకంతో ఎల్పీజి గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదారులు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు పొందవచ్చని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ వినియోగదారులను కోరారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఏదైనా గ్యాస్ కనెక్షన్ కలిగి రేషన్, ఆధార్ కార్డులు ఉన్న ప్రతి వినియోగదారుడు దీపం-2 ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలెండర్లు మూడు పొందడానికి అర్హులన్నారు. ఎల్పీజి గ్యాస్ కనెక్షన్ కు బ్యాంకు ఖాతా, రేషన్, ఆధార్ తప్పనిసరిగా అనుసంధానం అయ్యుండాలన్నారు. అలా కాకుంటే గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది వినియోగదారుని ఇంటివద్ద ఈకెవైసి చేసుకుంటారని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలెండర్ పొందడానికి వినియోగదారుడు మొదట ఖాళీ సిలెండర్‌ను బుక్ చేసుకొని నగదు చెల్లించాల్సి ఉంటుంది. సిలెండర్ డెలివరి అయిన 48 గంటల అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ నగదు మొత్తం నేరుగా లబ్ది దారుని ఖాతాకు జమ అవుతుందన్నారు. ఈ పథకం పొందుటలో వినియోగదారులు ఎటువంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారిణి వి. పార్వతి పాల్గొన్నారు.

ప్రజా క్షేమం, నగరాభివృద్ధే లక్ష్యం : ఎంపీ కేశినేని

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజల క్షేమమే ధ్యేయంగా, నగరాభివృద్ధే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నగరాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఎంపీ వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, ఇతర అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విజయవాడలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, నగర పరిధిలోని డ్రెయినేజ్ విధానం, త్రాగునీటి సరఫరా, స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధికి కావాల్సిన అంశాలను వివరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ విజయవాడ నగరం ఎలాంటి వరద ముంపుకి గురికాకుండా అధికారుల పటిష్ట చర్యలు తీసుకోవాలని, విజయవాడ తూర్పు, పశ్చిమ నియోజకవర్గం కొండ ప్రాంత ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకొని, ప్రతిరోజు 24 గంటలు త్రాగునీటి సరఫరా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్, సీఈ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, సీపీ ప్రసాద్, ఇంచార్జ్ సీఎంవోహెచ్ డా.సురేష్‌బాబు, జోనల్ కమిషనర్లు రమ్యకీర్తన, ప్రభుదాస్, డిప్యూటీ కమిషనర్ సృజన, హార్టికల్చర్ డీడీ రామ్మోహన్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు సత్యనారాయణ, సత్యకుమారి, ఈఈలు వెంకటేశ్వర రెడ్డి, సామ్రాజ్యం, సాప్ సభ్యులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజలకి ఎలాంటి సౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా గురువారం మాచవరం పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపై నుంచి వచ్చే వ్యర్థాలన్ని కింద పేరుకుపోకుండా వెంటనే డిసిల్టింగ్ పనులు మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, సూపరింటెంగ్ ఇంజనీర్ సత్యనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

పిట్టల సంకీర్తన, భర్త పిట్టల సాయినాథ్, డోర్ నెం.4-374, పెదపలకలూరు, గుంటూరు. పాస్ పోర్ట్ నెం. W6650123 తీసుకుని ది. 3-11-2024న పెదపలకలూరు సెంటర్‌లో జిరాక్స్ తీయించుకుని ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలో పోయినది. తిరిగి వెతకగా దొరకలేదు. దొరికిన వారు 81066 26111, 94401 46111 నంబర్లకు తెలియజేయగలరు.

పిట్టల సంకీర్తన, W/O. సాయినాథ్,
పెదపలకలూరు, గుంటూరు

విముక్తి ఉద్యమాలకు రష్యన్ ఉద్యమం స్ఫూర్తి

రాణిగారితోటలో ఘనంగా రష్యన్ విప్లవ దినోత్సవంలో జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రపంచ వ్యాప్తంగా విముక్తి ఉద్యమాలకు రష్యాన్ ఉద్యమం స్ఫూర్తిగా నిలిచిందని, దాని స్ఫూర్తిపతో ప్రపంచంలో అనేక దేశాలు విముక్తిని పొందాయని సీపీఐ నగర కార్యదర్శి జీ.కోటేశ్వర రావు అన్నారు. కృష్ణలంక చలసానినగర్‌లోని 18వ డివిజన్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవన్ వద్ద సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు, సీపీఐ 17, 18 డివిజన్‌ల ఇన్‌ఛార్జ్ సంగుల పేరయ్య ఆధ్వర్యంలో రష్యన్ విప్లవ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి జీ.కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నాడు రష్యాలో రాచరిక పాలనపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి విజయం సాదించారన్నారు. దాని స్ఫూర్తిగా భారత్‌లో బ్రిటీషు పాలకులకు వెతిరేకంగా ఉద్యమాలు జరిగి 1947 స్వాతంత్ర్యం సాదించినట్లు తెలిపారు. ఇలా పలు లాటిన్ ఆమెరికా దేశాల్లో అనేక దేశాలు బానిస సంకెళ్ల నుంచి విముక్తి పొందేందుకు రష్యా ఉద్యమం దోహదం చేసిందని గుర్తు చేశారు. కమ్యూనిష్టు విప్లవ బావాలపై, సిద్ధాంతాలపై ప్రసంగించారు. తొలత సిద్దెం కృష్ణారెడ్డి భవన్ వద్ద ఉన్న పార్టీ పతాకాన్ని జీ.కోటేశ్వరరావు ఆవిష్కరించగా, సిద్దెం కృష్ణారెడ్డి భవన్‌పై ఉన్న పార్టీ పతాకాన్ని సీపీఐ 18వ డివిజన్ కోశాధికారి పాశం ఆంజనేయులు, ఎఐవైఎఫ్ పతాకాన్ని నగర అధ్యక్షులు భార్గవ్ ఆవిష్కరించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు షేక్.నాసర్ వాలి శిలా విగ్రహానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు అంబడిపూడి మోహన్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి మహిళా సమాఖ్య నగరం కార్యదర్శి పంచదార్ల.దుర్గాంబ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 17వ డివిజన్ కార్యదర్శి సయ్యద్.సుభానీ, సీపీఐ 18వ.డివిజన్ సహాయ కార్యదర్శులు కూరాకుల స్టాలిన్, గుంజు క్రాంతికుమార్ డివిజన్ మహిళా సమాఖ్య గౌరవాధ్యక్షురాలు సంగుల విజయ కుమారి, డివిజన్ మహిళా సమాఖ్య నాయకులు కూరాకుల శకుంతల, డివిజన్ అధ్యక్షులు షూక్ నజీర్, బ్రాంచి కమిటీ సభ్యులు మేడబోయిన విజయరావు, మహంకాళి జగన్నాధం, పార్టీ సభ్యులు, 17వ డివిజన్ సహాయ కార్యదర్శి తోటి ప్రవీణ్, డివిజన్ కోశాధికారి అర్జున్, బ్రాంచి కమిటీ సభ్యులు పొట్లూరి సూరిబాబు, కుంభా దుర్గారావు, వెంకటేశ్వరరావు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రభుత్వం చదువుకునే విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించడంలేదని, వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి సాత్విక్ డిమాండ్ చేశారు. మోదుమూడి శ్రీహరి రావు భవనంలో పట్టణ ఏఐఎస్ఎఫ్ మహాసభ గురువారం జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా సాత్విక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎల్ కెజి నుండి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు పోరాటాల ద్వారా తమ సమస్యల్ని పరిష్కరించుకొంటున్నారన్నారు. ముఖ్యంగా హాస్టల్స్‌లో ఉండే విద్యార్థిని, విద్యార్థులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, హాస్టల్ భవనాలు,పడకలు, స్టేషనరీ, వంటి సౌకర్యాలు కూడా ప్రభుత్వం సరిగా కల్పించలేకపోతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు పోరాటాల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

వ్యవసాయ సహాయకులు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-గన్నవరం : వ్యవసాయ సహాయకులు వ్యవసాయంపై నయెపుణ్యత పెంపొందించుకోవాలని వ్యవసాయ అధికారి మాధవీలత సూచించారు. గురువారం మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సహాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.వ్యవసాయం కాలం అనుగుణంగా వ్యవసాయంపై నైపుణ్యత సాధించాలని అలాగే వ్యవసాయం కార్యక్రమాల్లో యాప్లపై అవగాహన కలిగి ఉండాలని పంటలకు వచ్చే మార్పులు సాంకేతిక పరిజ్ఞానం యాప్‌తో తెలుసుకొని సరైన పద్ధతిలో రైతుకు సూచ నలు ఇవ్వాలని అన్నారు. సహాయకులు వ్యవసాయంపై సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రంగనాథ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పోరాట విజయంలో మహిళల పాత్ర మరువలేనిది

-మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ దుర్గ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : ఏ పోరాట చరిత్ర చూసినా మహిళల పాత్ర లేకుండా విజయాలు చేకూరలేదని నేటి తరంలోనూ నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాలలో మహిళలు ఘనసీయమైన పాత్ర వల్లే విజయాలు సాధించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ దుర్గ కోటేశ్వరరావు అన్నారు. గురువారం విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ముఖ్య లక్ష్మి అధ్యక్షతన జరిగిన మహిళా సమాఖ్య కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రజా సమస్యల ఎడల కూడా దృష్టి సారించి ఆ సమస్యల పరిష్కారానికి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సమైక్య ఉద్యమాలు చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి నుంచి మహిళా సమాఖ్య శాఖలను నిర్మాణం చేసి తద్వారా మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి మహిళ సహకరించాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలకు పెనుభారంగా మారాయని పెంచిన విద్యుత్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అజ్మీర మంగ, చీకటి జమలమ్మ, జయ కుమారి, ఇస్లావత్ పికి, సరోజిని, భారతి తదితరులు నాయకత్వం వహించారు.

ఆచార్య ఎన్జీ రంగా జయంతి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమి, కృష్ణా విశ్వవిధ్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో మేడం ఖ్యూరి, సర్ సివి రామన్, ఆచార్య ఎన్జీ రంగా జయంతి సందర్భంగా గురువారం వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రంలలో నోబెల్ పురస్కారం పొందిన ఏకైక మహిళ మేడం ఖ్యూరి అని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యంతో కూడిన ఉన్నత విద్య వుంటేనే పరిశోదనలు వస్తాయన్నారు. యువశక్తి మన దేశానికి పెద్ద ఆస్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సుందరకృష్ణ, ఆచార్య మారుతి, ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డా. రాంబాబు, పరీక్షల నియంత్రణ అధికారి డా. బ్రహ్మాచారి, డా. రాజశేఖర్ రెడ్డి, పలువురు సహాయ ఆచార్యులు, రాష్ట్ర సైన్స్ అకాడమి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: మొగల్రాజపురం సెక్షన్, మహాత్మా గాంధీ విద్యుత్ ఉపకేంద్రం, 11 కేవీ ప్రజాశక్తి నగర్ ఫీడర్ పరిధిలో, అలాగే సూర్యారావుపేట సెక్షన్, సీతారామ పురం సబ్ స్టేషన్, 11కేవీ మారుతీనగర్ ఫీడర్ పరిధిలోని విద్యుత్ మరమ్మతులు నిర్వహణ నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీరు పి.రవీంద్రబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు: పిన్నమనేని వారి వీధి, మధు గార్డెన్స్ ఏరియా, ప్రజాశక్తి నగర్, అంజమ్మ వీధి, రత్నమాంబ వీధి, నైస్ బార్ ఏరియా, రామశాస్త్రి వీధి, విధాత హాస్పిటల్ ఏరియా, శిఖరా స్కూల్ రోడ్, కస్తూరిబాయ్ పేట గాంధీ బొమ్మల సెంటర్ తదితర ప్రాంతాలు, అలాగే మారుతీ నగర్ కాలువగట్టు, చుట్టుగుంట కాలువగట్టు, సిమెంట్ రోడ్, బీఎస్ఎన్ఎల్ భవన్, కాకర్ల వారి వీధి, వీరయ్య వీధి, మాగంటి వారి వీధి, మసీదు వీధి, గద్దె పూర్ణచంద్రరావు వీధి, ప్రకాశరావు వీధి, అనుమోలు శేషగిరిరావు వీధి, గోగినేని వారి వీధి, మిల్క్ బూత్ స్ట్రీట్,పటేల్ రోడ్ తదితర ప్రాంతాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

న్యాయవాదులపై దాడులు, అక్రమ కేసులు దారుణం

విశాలాంధ్ర-గుడివాడ : న్యాయవాదులపై ఆక్రమ కేసులు, దాడి చేయడం దారుణమని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బొల్లవరపు అజయ్ బాబు అన్నారు. గురువారం ఏలూరు రోడ్డులోని న్యాయస్థానం సముదాయల వద్ద బార్ అసోసి యేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహి ష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజయ్‌బాబు అసోసియేషన్ సభ్యులు చోరగుడి కుటుంబ రావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తుమ్మలచర్ల శ్రీనివాసరావు, న్యాయవాదులు వీరబత్తిన సుధాకార్, సిహెచ్ సూర్యరావు, షయ్యద్ అజీమ్, నత్త జోజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034,
కార్పోరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	రుణ ఖాతా సంఖ్య: **11201120265&11201124720** 1. ఒంటిపులి వెంకటేశ్వరరావు, 2. ఒంటిపులి నాగలక్ష్మి	01-అక్టోబరు-2024	30-అక్టోబరు 2024	08-అక్టోబరు-2024 నాటికి **రూ.6,78,270.61** (ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల రెండువందల డెబ్బై రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే) & **రూ.5,41,625.39/-** (ఐదు లక్షల నలభై ఒక్కవేల ఆరువందల ఇరవై ఐదు రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే)

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: కృష్ణాజిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ పరిధి, పరిటాల గ్రామ పంచాయతీ, పరిటాల గ్రామం, డి.నం.10-3, ఆర్.ఎస్.నం.637-2ఎ నందు 750 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న పాక్షికంగా పూర్తి అయిన నివాసిత ఆర్‌సిసి భవనంతో 121 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: పంచాయతీ సిమెంటు రోడ్డు, దక్షిణం: ఒంటిపులి వెంకటేశ్వరరావు ఆస్తి, పడమర: ఒంటిపులి శివశంకర్ యొక్క వాటా కిందకు వచ్చు పార్టీషన్ డీడ్ యొక్క బి షెడ్యూలు ఆస్తి . ఉత్తరం: ఉమ్మడి దారి.

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది.
మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి.
ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 08, నవంబరు, 2024 — సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

BEFORE THE HON'BLE DY.REGISRAR OF CHITS/ ABITRATOR AT NALGONDA

Dispute No. 195 of 2024

Between :
M/s Margadarsi Chit Fund Private Limited Branch Miryalaguda, Rep.by its Foreman/ Branch Manager ... Disputant
AND
A.Amarnath & Others ... Opponents
To, Opp No.5 :
Mr.Athota Subba Rao, S/o Luther, Age : 49 Years, Occ: SGT.MPPS (Old UP) Konduru Village, Atchampet (M), Palanadu District, R/o Flot.No.502, Kinetic Nest, Aithanagar, Tenali, Guntur District.
Opp No.7 :
Mr. Boddu Vasavi, W/o Amaranath, Age: 34 Years, Occ: Property Holder, R/o Flot.No. 301, B Block SLV Amaravathi, Grand-II Gunadala, Vijayawada, A.P.

Whereas the above named disputant filed the above dispute for **Rs.27,40,860-00** against all the Opponents for non payment of subscriptions U/s. Chit Fund Acts, 1982. You are hereby required to appear before the Deputy Registrar/ Arbitrator, Municipal Complex at Nalgonda in person or through an Advocate on **27-11-2024 at 11-00 A.M.** as to show- cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off in its merits as experte.

(By Order fo the Dy.Registarar of Chits/ Arbitrator)

Dy.Registarar of Chits/ Arbitrator
Nalgonda District Registrar Office
Muncipal Complex, Nalgonda,
Telangana State

చోరీల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): చోరీలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో నేరాలు నివారించవచ్చని క్రైం ఏడీసీపీ రాజారావు అన్నారు. గురువారం విజయవాడ భవానీపురం హెచ్‌బీ కాలనీ, స్వాతీరోడ్డులోని సిద్ది అపార్ట్‌మెంట్ వాసులకు చోరీల నివారణ పై అవగాహన కల్పించారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డీసీపీ కే.తిరుమలేశ్వరరెడ్డి పర్యవేక్షణలో చోరీల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ఇంటికి తాళం వేసి ఊరు వెళ్తే, ఇంట్లో విలువైన వస్తువులను ఉంటే, అయితే ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని, తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా పెట్టుకుని దొంగతనాలు చేసే ముఠాలు సంచరిస్తున్నారన్నారు. ఏ మాత్రం అవకాశం చిక్కినా, ఇంట్లో విలువైన వస్తువులతో ఉడాయిస్తారన్నారు. ఈ తరహా దొంగతనాల నుంచి రక్షణ పొందేందుకు ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్)ను ఉపయోగించుకోవాలని చెప్పారు. మీ ఇంటికి పోలీసుల భద్రత ఉంటుందన్నారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ వ్యవస్థ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, నేరాలు జరగకుండా ముందుస్తు జాగ్రత్తగా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నగరంలోని చాలా మందికి దీని పై అవగాహన లేకపోవడంతో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. వెస్ట్ ఏసీపీ దుర్గారావు మాట్లాడుతూ ఈ సౌకర్యాన్ని పొందలాంటే ప్లేస్టోర్ ద్వారా ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం తప్పనిసరి. అందులో పేరు, చిరునామా, మొబైల్ ఫోన్ నంబర్ నమోదు చేయాలని, పోలీసులు ఓ ఐడీ కేటాయిస్తారన్నారు. సంబంధిత వివరాలతో ఇతర ప్రాంతానికి వెళుతున్నట్లు పోలీసులకు పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వాలన్నారు. ఏపీ రోజుల్లో రక్షణ కావాలో తెలియజేయాలని, తద్వారా వారు స్పందించి వైర్‌లైస్ కెమెరాను ఉచితంగా ఏర్పాటు చేసి ఓ యూపీఎస్‌తో పాటు డేటాకార్డును దానికి అనుసందానిస్తారన్నారు. ఈక్రమంలో ఇంట్లోకి ఎవరైనా వస్తే ఆ కదలికల ఆధారంగా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు అలారం మోగుతోందన్నారు. తద్వారా వెంటనే దొంగను పట్టుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా అపార్ట్‌మెంట్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఎవరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చిన వాచ్‌మెన్‌లు అప్రమత్తంగా ఉండి వారి వివరాలను తెలుసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐలు రాంకుమార్, భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

గుడ్ టచ్...బ్యాడ్ టచ్...పై అవగాహన

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఎవ్వరైనా బాలికలపై అసభ్యకరంగా మాట్లాడినా ప్రవర్తించిన పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పమిడిముక్కల ఎస్ఐ బి.శ్రీను అన్నారు. గురువారం జెడ్పీ పాఠశాలలో బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు పాఠశాలకు వచ్చే, వెళ్ళే సమయంలో గాని ఇతర పరిసర ప్రాంతాల్లో గాని అసభ్యకరంగా ప్రవర్తించినా మాట్లాడినా వెంటనే వారి తల్లిదండ్రులు గాని ఉపాధ్యాయులకు గాని పోలీసు సిబ్బందికి గాని తెలపాలన్నారు. ఉపాధ్యాయులు శ్రీకుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-కూచిపూడి : మండల న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 14వ తేదిన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మొవ్వమండల న్యాయ సేవాధికారసంస్థ చైర్మన్, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి పి.రాజన్ ఉదయ్ ప్రకాష్ గురువారం పేర్కొన్నారు

రీ సర్వే ప్రాజెక్టు గ్రామ సభకు స్పందన

విశాలాంధ్ర-కూచిపూడి : రీసర్వేప్రాజెక్టు గ్రామ సభలో రైతుల పాల్గొని తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది జనవరివరకు నిర్వహించిన 3,065 ఎకరాల పంట భూముల రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన ఈ గ్రామ సభకు స్పందన లభించి రైతులు 63 దరఖాస్తులు అందజేశారు. సర్పంచ్ ఉప్పలపాటి నాగలక్ష్మి ప్రసన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ పి జగన్ మోహన్ రావు, మండల సర్వేయర్ ఏ కిషోర్, మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్, సచివాలయ సర్వేయర్ షేక్ షర్మిల, పంచాయతీ కార్యదర్శి కె సందీప్ రెడ్డి వీఆర్వో గరికపాటి తిరుమల రావు, గ్రామ రైతు, మండల తెలుగుదేశం అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యాపార అభివృద్ధికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-చల్లపల్లి : కాల్ మనీ వ్యాపారుల బారిన, లోన్ యాప్ బారిన పడకుండా వారికి రుణాలు ఇచ్చి ఆర్థిక చేయూత అందించేందుకు సంస్థను స్థాపించినట్లు గోదావరి, కృష్ణా కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ మేడూరి జీవన్ అన్నారు. చల్లపల్లి పోలీస్ స్టేషన్ ప్రక్కన నూతనంగా ప్రారంభించిన గోదావరి, కృష్ణా కో-ఆపరేటివ్ సొసైటీని చైర్మన్ జీవన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవన్ మాట్లాడుతూ, చిన్న, మధ్య తరహా వ్యాపారులు కాల్ మనీ బారిన పడకుండా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపడాలనే ముఖ్య ఉద్దేశంతో సొసైటీని స్థాపించినట్లు తెలిపారు. వినియోగదారుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీని ముందుకు తీసుకెళతామన్నారు. తమ సొసైటీలో బంగారంపై రుణాలు, మార్ట్ గేజ్ రుణాలు అందించడంతో పాటు లాకర్ సదుపాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 12 బ్రాంచ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సొసైటీ ద్వారా త్వరలో మండలానికి ఒక బ్రాంచ్ ఏర్పాటు చేస్తామన్నారు. పదివేల మందికి పైగా ఉపాధి కల్పన ధ్యేయంగా తమ బ్రాంచ్ లు పనిచేస్తాయన్నారు. తమ సొసైటీ అందిస్తున్న మరిన్ని సేవలను జీవన్ వెల్లడించారు. చల్లపల్లి బ్రాంచ్ మేనేజర్ బుద్ధు మోహన కృష్ణ కిషోర్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ సేల్స్ అధికారి శివరామకృష్ణ, లోన్స్ విభాగం ప్రతినిధి వెంకటేష్, చింతా సత్యనారాయణ మూర్తి, కరమతుల్ల మహమ్మద్, హరేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.250 కోట్లతో అగ్నిమాపక కేంద్రాలు ఆధునీకరణ

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిధులు 250 కోట్ల రూపాయలతో అగ్నిమాపక కేంద్రాలను ఆధునీకరణ చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ జి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దీనిలో 75 శాతం కేంద్ర ప్రభుత్వం 25% రాష్ట్రప్రభుత్వం భరాయిస్తున్నట్లు వివరించారు. ఆయన కృష్ణా జిల్లాలోని మండల కేంద్రమైన మొవ్వ అగ్ని మాపక కేంద్రాన్ని జిల్లా ఫైర్ ఆఫీసర్ జీవన్ రత్నంతో కలిసి గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించి వాటర్ టెండర్,ఫోర్టబుల్ పంపు, పెట్రోల్ తో నిర్వహించే చైన్సాపరికరాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రాలలో గల సమస్యలనుపరిశీలించి వాటిని పరిష్కారం చేసే దిశలో అధ్యయనం చేస్తున్నామని దీనిలో భాగంగానే ఈ కేంద్రాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఆ నిధులతో 100 అగ్నిమాపక యంత్రాలను, 17 కొత్తస్టేషన్స్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. హైకోర్టు,సచివాలయంలవద్ద, రాజమండ్రి రూరల్, లలో ఒక్కొక్కటి, విశాఖపట్నంలో జిల్లాలో 6, బోగాపురం విమానాశ్రయం వద్ద, ప్రకాశం జిల్లాలో 8 ఏర్పాటుకు పరిశీలిస్తున్నట్లు వివరించారు. పట్టణాలలో చిన్న చిన్న సందులలోజరిగే అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు వాహనాల ఏర్పాటుపై దృష్టి పెట్టామనిశ్రీనివాసురెడ్డి పేర్కొన్నారు. ఏడాది డిసెంబర్లో 500 మందికి ఉపాధి కల్పించే దిశలో పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందుగా సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించిన ఆయన సమస్యలను సేకరించారు. అలాగే రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటుమొవ్వ అగ్నిమాపకాధికారి కొణతం వెంకటేశ్వరరావు, లీడింగ్ ఫైర్ మాన్ శ్రీకాంత్, ఫైర్ మాన్ పూర్ణ, డ్రైవర్ శ్రీనివాసరావు, హెచ్ .బిరామకృష్ణ తాతయ్య పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ రవీంద్రారెడ్డిపై ఫిర్యాదు

విశాలాంధ్ర-తిరువూరు: కడప జిల్లా పులివెందుల ప్రాంతానికి చెందిన వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీంద్రారెడ్డి పై తిరువూరు పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తనపై నెలరోజుల క్రితం ఫేస్‌బుక్ వేదికగా అసభ్యకరమైన పోస్ట్ పెట్టాడని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదేళ్లుగా సోషల్ మీడియాలోను వేదిక చేసుకుని ఎన్నో అసత్య ప్రచారం చేస్తూ. రాష్ట్రంలో అనేక నష్టాలకి జగన్మోహన్‌రెడ్డి కారణమని ఒక టీవీ ఛానల్‌లో నేను మాట్లాడినప్పుడు అది జరిగిన రెండవ రోజు వర్రా రవీంద్రారెడ్డి నా గురించి ఫేస్‌బుక్‌లో ఒక అసభ్యకరమైన పోస్ట్ పెట్టారు. దానికి సంబంధించి వర్రా రవీంద్రారెడ్డి పై ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు.

కేన్సర్ 3.0 సర్వే అవగాహన



విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్థానిక పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుహాసిని ఆదేశానుసారం కేన్సర్‌పై అవగాహన ర్యాలీ చేసినట్లు జిల్లా ఎన్‌సీడీ-పీడీ కార్యక్రమాధికారి డాక్టర్ మాధవీ నాయుడు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుహాసిని, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏ.వి.రావు గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల్లో కేన్సర్‌పై అవగాహన పెంచడం ద్వారా ప్రాథమిక దశలో ఈ వ్యాధిని గుర్తించడం చికిత్స అందివ్వటం సులభతరం అవుతుందన్నారు. జిల్లాలో ఈ నెలలో 18 సంవత్సరాలు పైబడిన వారికి సీహెచ్ఓ, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తతో కూడిన బృందం ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి కేన్సర్ లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు ద్వారా గుర్తించి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.సుహాసిని, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏవీ.రావు మాట్లాడుతూ ఈ నెలలో ప్రారంభం కానున్న కేన్సర్ 3.0 సర్వే ద్వారా సమాజంలో ప్రాథమిక దశలో కేన్సర్‌ను గుర్తించి తద్వారా సత్వర చికిత్స అందించడం ద్వారా అనేక మందిని కేన్సర్ నుండి విముక్తి పొందవచ్చన్నారు. ఈ ర్యాలీ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఏలూరు లాకులు వరకూ కొనసాగినది. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థి కేన్సర్ అవగాహనపై పాట పాడి అందరినీ అందరినీ ఆలోచింపజేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డా.బీసీకే నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి సీఎస్ ఆర్ఎంఓలు డా.పద్మావతి, డా.శోభరాణి, డా.శ్రీనివాసరాజు, ప్రభుత్వ ఆసుపత్రి అంకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఆశా పర్వీన్, డీఐవోటీఓ డా.జె.ఉషారాణి, డీఎంఓ డా.మోతీబాబు, ఎన్‌హెచ్ఎం డీపీఎంఓ డా.నవీన్, ఏపి డిమియాలజిస్ట్ డా.స్నేహ సమీర, డా.బాలాజీ, డా.విద్యాసాగర్, డా.కార్తీక్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మావతి, శ్రీదేవి, పద్మ, భారతి, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, ఎన్‌జీఓ సభ్యులు పాల్గొన్నారు.

మొవ్వ మండల యూటీఎఫ్ అధ్యక్షుడిగా రవీంద్ర



విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల యు.టి.ఎఫ్ గౌరవాధ్యక్షునిగా విశ్రాంత లెక్కలమాస్టారుపాగోలు రమేష్ బాబు, అధ్యక్షునిగా ఎం రవీంద్రబాబు (ఎంపీపీ ఎస్. మొవ్వపాలెం) ప్రధాన కార్యదర్శిగా ఎం రత్నగిరి(ఎంపిపిఎస్. గూడపాడు), సహఅధ్యక్షునిగా వై. సతీష్(జడ్.పి.హెచ్.ఎస్ కోసూరు), సహ అధ్యక్షురాలిగా కంచర్ల నిర్మల(ఎంపీయూపీఎస్ పెదపూడి) కోశాధికారిగా కె శివ నాగరాజు (ఎంపిపి ఎస్ నరసంపాలెం) ఏకగ్రీవంగాఎంపికైనారు. చల్లపల్లి ఎస్ వి ఎల్ క్రాంతి కళాశాలలో గురువారం జరిగిన యుటిఎఫ్ స్వర్ణోత్సవాల మహాసభలో ఎంపిక జరిగినట్లు అధ్యక్షుడు రవీంద్రబాబు తెలిపారు.

హేతువాద సంఘ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సమాజంలో పాతుకుపోయిన తరతరాల మూఢనమ్మకాలైన చేతబడి, బాణామతి, దేవుడు, దెయ్యం, వాస్తు జ్యోతిషం, కులం, మతం, దొంగ బాబాలు మొదలైన వాటినుంచి ప్రజలను చైతన్యపరచేందుకు హేతువాద సంఘం ఎంతోకాలంగా కృషిచేస్తుందని, అందులో భాగంగా ఈ నెల 9, 10 తేదీలలో ఒంగోలు మల్లయ్యలింగయ్యభవన్(సీపీఐ) కార్యాలయంలో హేతువాద సంఘం మహాసభలను నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకట సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ల సుబ్బారావు, మానవ వికాసా వేదిక నాయకులు సాంబశివరావు, విజ్ఞానదర్శిని అధ్యక్షులు రమేష్, నాస్తిక కేంద్రం డాక్టర్ సమరం, ప్రొఫెసర్ కొడాలి శ్రీనివాస్, బీరం సుందరావురావు, రాష్ట్ర హేతువాద సంఘ అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య వక్తలుగా పలు అంశాలపై మాట్లాడతారని తెలిపారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్, హైజంప్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తెనాలి : ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కాలేజ్ స్విమ్మింగ్ పూల్‌లో ఈ నెల 6న జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్విమ్మింగ్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థి శశి కుమార్ అత్యంత ప్రతిభ కనబరిచి బ్యాక్ స్ట్రోక్‌లో 50 మీటర్స్ లక్ష్యాన్ని 1.10 మినిట్స్‌లో చేధించాడని, ఆకుల మణికంఠ శ్రీకాకుళంలో జరిగిన హై జంప్‌లో రాష్ట్రంలో 4వ స్థానం సాధించాడని, జి.కాటం రాజు 400 మీటర్స్ రిలేలో 3వ స్థానంలో నిలిచాడని, వీరు ముగ్గురు రాష్ట్రస్థాయి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు పొందినట్టు శ్రీ రావి సాంబయ్య పురపాలక పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు చిలకా సుందర రావు తెలిపారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు టి.ప్రసాద కుమారి, కొడాలి గోవర్ధన పాఠశాల ఎన్‌సీసీ ఆఫీసర్ పరిశా సర్దార్, బి.శ్రీనివాసు, చక్రవర్తి, రాజ రాజేశ్వరి, లక్ష్మీకాంతంలు అభినందించారు.

కోత విధించిన జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ఎఫ్ఆర్ఎస్ హాజరుతో కోత విధించిన జీతాలు తిరిగి చెల్లించమని ఏపీ హంస అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరవపాల్, అసోసియేషన్ నాయకులు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణను కోరారు. వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ వాకాటి కరుణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సచివాలయంలోని ఏఎన్‌మ్స్‌ని మెడికల్ సంబంధిత జాబ్ చార్ట్‌కి విరుద్ధంగా ఇతర శాఖల సర్వే (స్కిల్ సర్వే)లకు వేయకుండా తగు అదేశాలు జారీ చేయాలని, ఎఫ్ఆర్ఎస్ నుంచి ఫీల్డ్‌స్టాఫ్‌కు మినహాయింపు ఇవ్వాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగులను జీఓ నెంబరు 143 ప్రకారం సర్దుబాటు చేయడం వల్ల చాలా సమస్యలు ఉత్పన్నమయ్యే నేపథ్యంలో జీఓను రద్దు చేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన కమిషనర్ వాకాటి కరుణ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏపీ హంస రాష్ట్ర సెక్రటరీ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.కిరణ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.నాగవర్ధన్, విజయవాడ సిటీ ప్రసిడెంట్ రామకృష్ణ, మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో ఎం కావాలో మీరే తెలుసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్యార్థులు తమ జీవితంలో ఏం కావాలో వాళ్లే తెలుసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ఫిల్మ్, టెలివిజన్ యాక్టర్ కేవీ ప్రదీప్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో బీటెక్ నాలుగో సంవత్సరం విద్యార్థులకు 'టేక్ ఆఫ్ టు టేక్ ఓవర్' అనే అంశంపై మోటివేషనల్ సెషన్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేవీ ప్రదీప్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే విలువలు, బలం, వైఖరి, నైపుణ్యాలు, జ్ఞానం అనే ఐదు లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. యూనివర్సిటీలో చివరి సంవత్సరం చదువుతున్నప్పుడు జరిగే క్యాంపస్ డ్రైవ్ లోనే ఉద్యోగం సాధిస్తే చాలా వరకు ఒత్తిడి తగ్గుతుం దన్నారు. విద్యార్థులందరూ మీలో ఉన్న భావాలను ఇతరులతో పంచుకుని మెప్పించినట్లయితే కమ్యూనికేషన్ స్కిల్స్‌లో మీరు ముందంజలో ఉన్నట్లు భావించాలన్నారు. ప్రస్తుతం కంపెనీలన్ని ఇండస్ట్రియల్ రెవెల్యూషన్ 4.0ను అనుసరిస్తున్నందు వలన విద్యార్థులందరూ కొత్త టెక్నాలజీలను వేగంగా నేర్చుకునేవారే జీవితంలో ముందుకు రాగలరన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయస్థానాల తీర్పు అమలు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం న్యాయస్థానాల తీర్పులైన గౌరవించి తమకు న్యాయం చేయాలని ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ కోరారు. న్యాయంగా తమకు రావాల్సిన నష్టపరిహారం ఇవ్వాలని సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న ఆందోళన గురువారం నాటికి పదో రోజుకు చేరుకుంది. 33 ఏళ్ల కింద అక్రమంగా లాకౌట్ చేసిన కంపెనీ యాజమాన్యం ఆ నెల పని చేసిన కార్మికులకు కూడా జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక కుటుంబాల నుండి బి అంకయ్య, ఆశీర్వాదం, సూరి, నవనీతం, రమాదేవి, ఇమాంబి, శారద, సుబ్బారావు, సాంబయ్య పాల్గొన్నారు.

శ్రీశైలం కాపు సత్రం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా విజయ్ నియామకం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీకృష్ణ దేవరాయ బలిజ సత్రం (కాపు సత్రం) కు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా గుంటూరు నగరానికి చెందిన బాలిశెట్టి విజయ్ ను నియమిస్తూ శ్రీ కృష్ణ దేవరాయ ఛారిటబుల్ ట్రస్ట్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రెండో సారి తనకు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడుగా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని, భక్తులకు అందుబాటులో ఉంటూ, సత్రం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం విజయ్ గుంటూరులోని కాపు హాస్టల్‌కి ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ

విశాలాంధ్ర-దాచేపల్లి: పల్నాడు జిల్లా వైద్యాధికారి రవి, గుంటూరు జోనల్ మలేరియా కార్యాలయం అడిషనల్ డైరెక్టర్ వీరరాజు గురువారం నగర పంచాయతీతో పాటు గ్రామీణ మండలానికి వచ్చారు. నారాయణపురం వచ్చిన రవి పలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి తనిఖీ చేశారు. వాటి అనుమతులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, వైద్యుల అర్హత ధృవపత్రాలను పరిశీలించారు. ల్యాబ్‌లను తనిఖీ చేశారు. వీరరాజు పొందుగల వెళ్లి అక్కడి ప్రాథమిక ఉప కేంద్రాన్ని సందర్శించారు. అతిసార నివారణపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఆరోగ్య ప్రయోజనం కోసం పలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా దాచేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. వైద్యులు అమూల్య, మధుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వెయిల్ లిఫ్టింగ్ పోటీలలో

పీబీఎన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పొన్నూరు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన అంతర కళాశాలలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో నిడుబ్రోలు పిబిఎన్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరచడం ద్వారా అనేక స్వర్ణ, కాంస్య, బ్రాంజి పతకాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ శివకుమారి తెలిపారు. కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొనగా 89 కిలోల విభాగంలో కే శ్రీను అనే విద్యార్థి 285 కిలోలను, 102 కిలోల విభాగంలో సిహెచ్ వంశీ అనే విద్యార్థి 262 కిలోలు, 61 కిలోల విభాగంలో బి మౌలాలి అనే విద్యార్థి 245 కిలోలను ఎత్తి స్వర్ణ పథకాలు సాధించారు. దీంతో పాటు బి మౌలాలి అనే విద్యార్థి బెస్ట్ లిఫ్టర్ అవార్డును సాధించడం జరిగింది.. 96 కిలోల విభాగంలో సిహెచ్ వెంకటేష్ అనే విద్యార్థి 25 కిలోలు ఎత్తి బ్రాంజి మెడల్ ను సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వెయిట్ లిఫ్టింగ్ లో తమ ప్రతిభను కనబరిచిన కళాశాలకు చెందిన విద్యార్థులను గురువారం ఘనంగా సత్కరించడం జరిగింది. వీరు ఇంటర్ యూనివర్సిటీ సౌత్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ప్రెసిడెంట్ కెప్టెన్ ఎన్ అంకప్ప చౌదరి ,సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నారావు, ప్రిన్సిపల్ శివకుమారి ఫిజికల్ డైరెక్టర్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల పట్ల మక్కువతో ముందుకు సాగినప్పుడే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

నైపుణ్యాభివృద్ధి గణనపై శిక్షణ నేడు

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు నైపుణ్యాభివృద్ధి గణనపై శిక్షణ(స్కిల్ సెన్సెస్ ట్రైనింగ్ ప్రోగ్రాం) తరగతులు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఈ శిక్షణకు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

Protium

ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా తెలిసినది)

రిజిస్టర్డ్ ఆఫీస్: నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే మీదుగా, కమా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఇ), ముంబై, మహారాష్ట్ర-400063

బ్రాంచ్ ఆఫీస్: 710,711,712, ఫ్లోర్ మేజెస్టిక్, స్వాతి స్నాక్స్ దగ్గర, కేఫ్ కాఫీడే ఎదుట, లా గార్డెన్ ఎలిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్, గుజరాత్-380006

స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం నోటీసు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులను ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (ఇకమీదట ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ అని చదువుకునేది) లాంఛనంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనదని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది. సదరు హామీగా పెట్టబడిన ఆస్తులను "ఎచ్చట ఉన్నది ఉన్నట్లు", "ఏమున్నటే అది" మరియు "అచ్చట ఉన్నది ఏమైనా" ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని తెలియజేయడమైనది. మేము వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించెదమని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

1. రుణఖాతా సంఖ్య 2.రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు, 3. తనఖాదారులు	4. డిమాండ్ నోటీసు తేదీ 5. సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయి 6.లాంఛనప్రాయ స్వాధీనత తేదీ 7. బకాయి మొత్తం (తేదీ ప్రకారం)	8.ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు	9. రిజర్వు ధర 10. ధరావత్తు సొమ్ము డిపాజిట్ 11. బిడ్ పెంపుదల మొత్తం (రూ.లలో)	12. ఇ-వేలం తేదీ మరియు సమయం 13. ఇఎండి సమర్పణకు చివరి తేదీ 14. ఆస్తి తనిఖీ తేదీ
1.GS032LAP736127 **2.(ఎ) శరవణ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్, (బి) వట్టికూటి సైదారావు, (సి) సందీప వట్టికూటి, (డి) శరవణ్ స్ప్రెసెస్**, అందరి చిరునామా 26/8/87, శ్రీ శ్రీనివాసం అపార్ట్‌మెంట్, మస్తాన్ దర్గా వెనుక వైపు, ఫ్లాట్ నెం. 2బి, నాగారంపాలెం, గుంటూరు - 522 004. **మరియు** ఎసి 0.40 సెంట్స్ విస్తీర్ణపు ఖాళీ స్థలం, ఆర్.ఎస్.నం.557బి, సర్వే నం.557/బి1, ప్రస్తుత సర్వే నెం. 557/బి1/ఎ, పాత పట్టా నం. 4947, పెదకూరపాడు గ్రామం, గ్రామ పంచాయతీ, పెదకూరపాడు మండలం, ఎస్.ఆర్.ఓ పెదకూరపాడు, గుంటూరు వద్ద **మరియు** ఫ్లాట్ నం. 502, అనిష్ రెసిడెన్సీ, 3వ లైన్,శ్యామలా నగర్, గుంటూరు - 522004 వద్ద **మరియు** ఫ్లాట్ నెం. 502, అనిష్ రెసిడెన్సీ, 3వ లైన్, శ్యామలా నగర్, గుంటూరు - 522004 వద్ద. **3. శరవణ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్**, వట్టికూటి సైదారావు, సందీప వట్టికూటి, శరవణ్ స్ప్రెసెస్	**4. తేదీ: 12 సెప్టెంబరు, 2023** 5. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల చట్టబద్ధమైన వ్యవధిలోగా చెల్లింపు పరిపూర్ణమయ్యేవరకు మా నోటీసు డిమాండ్‌చేసినట్లుగా ఇతర చార్జీలతో సెప్టెంబరు 09,2023 నుండి 18% భవిష్యత్తు వడ్డీతో సెప్టెంబరు 08, 2023 నాటికి **రూ. 2,09,75,075.74/-** (రెండు కోట్ల తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల డెబ్బైఐదు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) **6. 20-అక్టోబరు-2024** **7.** నవంబరు 07,,2024 నాటికి **రూ.2,44,94,768.42/-** (రెండు కోట్ల నలభైనాలుగు లక్షల తొంభైనాలుగు వేల ఏడువందల అరవై ఎనిమిది రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే)	8. గుంటూరు జిల్లా, పెదకూరపాడు ఎస్.ఆర్.ఓ పరిధి, పెదకూరపాడు మండలం, పెదకూరపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న తేదీ: 20/4/2018 నాటి అప్లికేషన్ నం. NLCR11800014769 ద్వారా వ్యవసాయభూమి నుంచి వ్యవసాయేతర భూమిగా మార్పుచేయబడినది ఆర్.ఎస్.నం.557.బి, తదుపరి సర్వే నం.557/బి1, రెవిన్యూ రికార్డుల ప్రకారం ప్రస్తుత సర్వే నం.557/బి1/ఎ, పాత పట్టా నం.4947 నందు ఏసి 0.40 సెంట్లు లేదా 1936 చదరపు గజాల విస్తీర్ణపు మార్పుచేసిన బహిరంగ స్థలం మొత్తంగా. హద్దులు: తూర్పు: ఆర్&బి రోడ్డు, దక్షిణం: సర్కార్ కందవా డొంక రోడ్డు, పడమర: జవ్వాజి శ్రీహరిరావుకు చెందిన భూమి, ఉత్తరం: షా రమేష్‌కుమార్ జైన్‌కు చెందినభూమి.	**9. రూ. 85,18,400/-** (ఎనభై ఐదు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) **10. రూ.8,51,840/-** (ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే) **11.** (బిడ్ పెంపుదల విలువ: **రూ.5,000/-**)	**12. 10-డిసెంబరు-24, ఉ .11:00 నుండి మ.2:00 గం.** (ప్రతిసారి ఐదు నిమిషాల అపరిమిత పొడిగింపుతో) **13. 09-డిసెంబరు-24, సా.5:00 గం.వరకు.** **14. 28 నవంబరు-24, ఉ .11:00 గం. నుంచి సా.5:00 గం. వరకు.**

1. వివరాల కొరకు వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net & https://protium.co.in లను సందర్శించవలసిందిగా ఆసక్తిగల వ్యక్తులు/ బిడ్డర్లను కోరడమైనది. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ పై శిక్షణ కొరకు దయచేసి ఔత్సాహిక బిడ్డర్లు ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్; శ్రీ రామ్ శర్మ, సంప్రదించు నం: 079-35022182/079-35022182 ను దయచేసి సంప్రదించగలరు. email id : ramprasad@auctiontiger.net , support@auctiontiger.net

2. ఇ-వేలంలో పాల్గొనేందుకు నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://sarfaesi.auctiontig.net & https://protium.co.in ని సందర్శించండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, **2002** యొక్క నిబంధన **8(6)** & నిబంధన **9(1)** కింద ఇది చట్టబద్ధ **30**రోజుల విక్రయ నోటీసు కూడా.

తేదీ: 08.11.2024, ప్రదేశము: గుంటూరు, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్

రెస్టారెంట్ల తనిఖీ

విశాలాంధ్ర-మాచర్ల: నాణ్యత లోపించిన ఆహార పదార్థాలను రెస్టారెంట్లు, హోటళ్లలో ప్రజలకు అమ్మకాలు జరిపితే చర్యలు కఠినంగా ఉంటాయని జిల్లా ఆహార భద్రతా అధికారి లక్ష్మణ్ రావు హెచ్చరించారు. గురువారం ఆయన పట్టణంలోని పలు రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ఇటీవల మైబి రెస్టారెంట్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను అమ్మినట్లు ఫిర్యాదు అందింద న్నారు. ఈ మేరకు రెస్టారెంట్‌లో ఫుడ్ శాంపిల్స్‌ను తీసి ల్యాబ్‌కు పంపినట్లు ఆయన పేర్కొన్నారు.

డంపింగ్ యార్డు సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - వినుకొండ: మార్కాపూర్ రోడ్‌లోని పసుపులేరు బ్రిడ్జి వద్ద నున్న డంపింగ్ యార్డ్ అస్తవ్యస్తంగా తయారవడం వల్ల ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు చెత్త డంప్ చేయడానికి వీలుపడక ట్రాక్టర్స్ రాకపోకలకు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించిన కమిషనర్ సుభాష్ చంద్రబోస్ స్పందించి చర్యలు చేపట్టారు. చెత్తను గుట్టలుగా చేసి వాహనాలు పోవుటకు దారులు ఏర్పాటు చేయు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

హామీలు నెరవేర్చాలంటూ మంత్రులకు వినతులు

విశాలాంధ్ర - వినుకొండ : సచివాల యంలోని వైద్య, విద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఛాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన వైద్య మిత్ర కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి ఆధ్వర్యంలో కలిశారు. రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలు జనవరి నుండి ప్రారంభం కాబో తున్న సందర్భంగా ఎన్నికల మేనిఫె స్టోలో చెప్పిన విధంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 25 వేల వరకు ఉన్న ప్రతి ఉద్యోగికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎన్నికల్లో భాగంగా ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చినదని, ఆ హామీని నెరవేర్చుకునే దిశగా రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రేషన్ కార్డులు వారి తల్లిదండ్రులకు పింఛన్ అమలయ్యే విధంగా జీవో ఇవ్వాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను కలిసి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలయ్యే విధంగా ప్రయత్నం చేస్తా మని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎం.ప్రత్యూష, ఎర్ర గొండపాలెం బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ సర్పంచ్ పాపారావు, రమేష్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం నిలిపిన ఎమ్మెల్యే మానవత్వం

విశాలాంధ్ర-వినుకొండ: ఆపద సమయంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చూపించిన మానవత్వం, సత్వర స్పందన ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడింది. వివరాల్లోకి వెళితే గురువారం వినుకొండ మండలం విఠంరాజుపల్లి వద్ద రహదారి దాటుతుండగా బాధితుడు గాదె మహాసం దరెడ్డిని లారీ బలంగా ఢీకొట్టింది. అదే సమయానికి అటుగా వినుకొండ వెళ్తున్న ఎమ్మెల్యే జీవీ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనం ఆపారు. రహదారిపై గాయాలతో రక్తమోడుతూ పడిఉన్న క్షతగాత్రుడిని చూసి చలించారు. ప్రమాదం విషయం తెలుసుకుని తన కాన్వాయ్ వాహనంలో బాధితుడిని వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి దగ్గరుండి పంపించారు. అంతేకాక ఎమ్మెల్యే జీవీ తానే స్వయంగా ప్రమాద బాధితుడిని వాహనంలో ఎక్కించారు. ఆ వెంటనే ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడికి ఫోన్ ద్వారా సమాచారం అందించి క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితుడి తలకు గాయమైందని, సీటీ స్కాన్ తీయించి ప్రత్యేక చికిత్స అందించాలని కూడా సూచించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై తనకు తర్వాత కూడా వివరాలు తెలియజేయాలని ఆదేశించారు.

ఆరోగ్యమైన జీవనశైలితోనే క్యాన్సర్ కట్టడి : డాక్టర్ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-రెంటచింతల: ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్ కట్టడి ఆరోగ్యకర జీవన శైలితోనే సాధ్యమని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎన్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం జాతీ య క్యాన్సర్ డే పురస్కరించుకుని రెంట చింతలలో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్యాన్సర్ చికిత్సలో సహా యపడుతున్న న్యూక్లియర్ ఎనర్జీ రేడియో థెరపీ అభివృద్ధికి కారణమైన ప్రయోగం చేసిన నోబెల్ గ్రహీత మేడం క్యూరీ జయంతి రోజును పురస్క రించుకుని జాతీయ క్యాన్సర్ దినోత్స వాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లతో పాటు చెడు వ్యస నాల కారణంగా క్యాన్సర్ వ్యాధి అధిక మవుతోందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాల్లో నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి కోరారు. ర్యాలీలో వైద్యు రాలు రమాదేవి, సూపర్వైజర్ కోటేశ్వర రావు, శర్మ, ఆంజనేయులు తదితర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

12న పడవ వేలం

విశాలాంధ్ర-అమరావతి : ఈ నెల 12న అమరావతి మండల పరిధిలోని దిదుగు ధరణికోట గ్రామాలలో పడవ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు అమరావతి మండల ప్రజా పరిషత్ అధికారిణి టి.పార్వతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ గుంటూరు జిల్లా జడ్పీ కార్యాలయం ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు సీల్డ్ టెండర్లు స్వీకరిస్తామని తెలిపారు. అదే రోజు రెండు గంటల తర్వాత వేలం పాటలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. వీటిపై వివరణ కోసం గుంటూరు జిల్లా జడ్పీ కార్యాలయాన్ని సంప్రదించాలని పార్వతి కోరారు.

వరగానిలో గ్రామసభ

విశాలాంధ్ర-పెదనంది పాడు : వరగాని గ్రామం లో తహశీల్దార్ పి.శంకర్ బాబు గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో ప్రజల నుండి భూ సమస్యలపై 102 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

Jocil Limited (A Subsidiary of The Andhra Sugars Limited)
CIN : L28990AP1978PLC002260
Factory & Registered Office : DOKIPARRU, GUNTUR - 522 438, A.P.
Ph: +91 98481 39135 • Email : jocil@jocil.net • Web : www.jocil.in

EXTRACT OF FINANCIAL RESULTS
FOR THE QUARTER AND HALF YEAR ENDED 30-09-2024

(₹ in Lakhs)

Sl. No.	Particulars	Unaudited / Quarter Ended			Unaudited/ Half Year Ended		Audited/ Year Ended
		30-09-2024	30-06-2024	30-09-2023	30-09-2024	30-09-2023	31-03-2024
1.	Total Income from Operations	23014.38	23846.87	21977.32	46861.25	40081.27	75715.69
2.	Net Profit for the period (before Tax, Exceptional and /or Extraordinary items)	153.37	273.77	247.31	427.14	426.54	264.65
3.	Net Profit for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	153.37	273.77	247.31	427.14	426.54	264.65
4.	Net Profit for the period after Tax (after Exceptional and /or Extraodinary items)	114.63	204.86	185.07	319.49	319.18	172.73
5.	Total Comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(65.84)	531.50	266.94	465.66	541.74	640.22
6.	Equity Share Capital	888.12	888.12	888.12	888.12	888.12	888.12
7.	Other Equity (excluding Revaluation Reserve)	-	-	-	-	-	20169.77
8.	Earnings Per Share of Rs.10 each - Basic and Diluted (Before and after extraordinary items) (Not annualised)	1.29	2.31	2.08	3.60	3.59	1.94

Notes :
The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the Stock Exchange Website www.nseindia.com, and on the company's website www.jocil.in.

For and on behalf of Board of Directors
J. MURALI MOHAN
Managing Director
DIN :00114341

Dokiparru
07-11-2024

వైసీపీ నాయకులు హత్యా రాజకీయాలు మానుకోవాలి : యాగంటి

విశాలాంధ్ర-దుర్గి: శ్యామరాజుపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గోకుల గౌరీ యాదవ్‌ను హత్యకు కుట్రపన్నీ గాయపరిచిన వైసీపీ మూకలను కఠినంగా శిక్షించాలని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. గాయపడిన గౌరీ యాదవ్ కుటుంబ సభ్యులను గురువారం ఆయన పరామర్శించారు. యాగంటి మాట్లా డుతూ నాటి జగన్ పాలన దాడులు, దౌర్జన్యాలతో సాగింద న్నారు. ప్రభుత్వ మారిన వైసిపి నాయకుల తీరు మార లేదని, ఇంకా కూటమి ప్రభుత్వ కార్య కర్తలపై వైసీపీ నాయకులు దాడులకు తెగబ డుతున్నారు. జమ్మలమడక గ్రామం లో యాదవ సామాజిక వర్గానికి చెందిన కొంతమంది శ్యామరాజు పురంకి చెందిన పలువురు కలిసి పథకం ప్రకారం గౌరీ యాదవ్‌పై దాడికి దిగి నట్లు ఆయన పేర్కొ న్నారు. నియోజక వర్గ అభివృద్ధికి, గ్రామాల్లో ప్రశాంత వాతా వరణం కోసం ఎమ్మెల్యే జూల కంటి బ్రహ్మా నందరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఎన్డీఏ కార్యకర్తలకు ఏ ఒక్క వైసీపీ పార్టీ నాయకుడు హాని చేసిన వదిలి పెట్టబోమని హెచ్చరించారు. వైసీపీ శ్రేణులు హత్య రాజకీయాలు మాని అభివృద్ధికి సహకరించాలన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అనూష

విశాలాంధ్ర-ఈపూరు : సమాజమంతా గుర్తించి ప్రతిఒక్కరూ పొగిడేలా ఆటలు దోహదం చేస్తాయి. ప్రత్యేక గుర్తింపే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయి. దీన్ని గ్రహించిన తల్లి దండ్రులు, విద్యాలయాల నిర్వాహ కులు పిల్లలను ఆటల వైపు ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు నచ్చిన క్రీడలో రాణించాలంటే కఠోర సాధన చేయాల్సిందే. ఇందుకు యువత వెనుకాడటం లేదు. ప్రతిఒక్కరిలో క్రీడలతో ఐకమత్యం పెంపొందుతుందని మంచి ఆలోచనలకు మార్గం పడుతుందని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో బీపీఈడీ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న ఎం.అనూష నవంబర్ 26వ తేదీ నుంచి గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్ వెస్ట్ అంతర్ విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు 49 కేజీల కేటగిరిలో ఆ విశ్వవిద్యాలయం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆయన గురువారం తెలిపారు. యువత, విద్యార్థులు క్రీడల్లో సత్తాచాటాలని, క్రమశిక్షణ, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలన్నారు.

అంతర్ కళాశాలల పోటీల్లో విజేతలు: మండలంలోని ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన విజేతలకు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మెదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, ఎం.దాసు, కె.వంశీ చైతన్య గురువారం అభినందనలు తెలిపారు. మహిళల విభాగంలో 49 కేజీల కేటగిరీలో ఎం.అనూష గోల్డ్ మెడల్, 59 కేజీల కేటగిరిలో ఎం.రాజేశ్వరి, కె.వెంకటేశ్వరి సిల్వర్ మెడల్, పురుషుల విభాగంలో 61 కేజీల కేటగిరీలో ఆర్.హనుమానాయక్ సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

రైతు అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యద్దనపూడి : రైతు అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని తిమ్మాపురం గ్రామ పరిధిలోని ఉమా మహేశ్వర కాటన్ మిల్లులో ప్రతి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలోనే తొలి పత్తి కొనుగోలు కేంద్రం చిలకలూరిపేటలో ప్రారంభించడం ఎంతో సంతోషదాయకం అని, ప్రభుత్వం రైతు ఉత్పత్తుల కొనుగోలు విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తోందని స్పష్టం చేశారు. జనసేన ఇన్‌ఛార్జ్ తోట రాజారమేష్, టీడీపీ నాయకులు కామినేని సాయిబాబు, కందిమళ్ల రఘు రామారావు, శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి నిజమైన సమాచారం సేకరించాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-దుర్గి : ఎక్కడో కూర్చొని సర్వే చేయడం కాదని, ఇంటింటికీ వెళ్ళి వారి నిజమైన సమాచారం సేకరించాలని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీడీవో శివప్రసాద్ అధ్యక్షతన సచివాలయ సిబ్బందికి స్కిల్ సెన్సెక్స్ హౌస్ హోల్డ్ సర్వే పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి వెళ్ళి 15 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువత, ప్రజలు గాని వారిలో ఉన్నటువంటి నైపుణ్యాలను గుర్తించినట్లైతే వారివారి నైపుణ్యాలను బట్టి వివిధ కంపెనీలు ద్వారా ఉపాధి కల్పించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, పీఆర్ ఏఈ హనుమంతరావు, ఏపీఓ చిన వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవస్థలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-మాచర్ల : చట్టం న్యాయ వ్యవస్థల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీడీపీఓ సరళ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన శిశు సంరక్షణ దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమన్నారు. బాల్య వాహాలు నేరమన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే హక్కుల సాధనకు సులువుతర మవుతుందన్నారు. అనంతరం పోక్సో, జేజే, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ పై అవగాహన పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాది నాయక్, కృష్ణారెడ్డి, ప్రవంతి, సూపర్వైజర్లు వి దుర్గా, లీలావతి, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మాచర్ల : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. ఎస్.ఐ సంధ్యా రాణి వివరాల ప్రకారం పట్టణంలోని రైల్వే రోడ్డులో మంగళవారం రాత్రి అనారోగ్యంతో ఓ వ్యక్తి పడి ఉండటాన్ని ఓ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గుర్తించారని, వారి సహకారంతో అనారోగ్యం పాలైన వ్యక్తిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు పంపినట్లు ఆమె తెలిపారు. అప్పటికే అనారోగ్యం విషమించి సదరు వ్యక్తి మరణించినట్లు తెలిపారు. మృతునికి 35 నుండి 45 సంవత్సరాల లోపు ఉంటాయని, బ్లూ కలర్ ఫాంట్, లైట్ ఎల్లో టీ షర్టుతో ఉన్నట్లు తెలిపారు. సెల్ 9440796240 సమాచారం కోసం అందుబాటులో ఉంచినట్లు ఎస్సై తెలిపారు.

15 నుంచి 'వీవీఐటీ బాలోత్సవ్'

విశాలాంధ్ర-పెదకాకాని : ఆంధ్రుల సంస్కృతి, సాంప్రదాయాలు, కళలను ప్రోత్సహిస్తూ చిన్నారుల్లో వాటి పట్ల మక్కువ పెంచేలా బాలోత్సవ్ నిర్వహిస్తున్నట్లు వీవీఐటీ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ చెప్పారు. 2024 బాలల పండుగను ఈ నెల 15 నుంచి 17 వరకూ వీవీఐటీ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బాలోత్సవ్ సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన ప్రచార ప్రతులను ఆయన విడుదల చేసారు. ఈ సందర్భంగా వీవీఐటీ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీసేందుకు వీవీఐటీ బాలోత్సవ్ ఒక మంచి వేదికని, వారిలోని ఒత్తిడిని దూరం చేసి ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని పెంపొందించడానికి బాలోత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. 2017 నుంచి నిర్వహిస్తున్న వీవీఐటీ బాలోత్సవ్‌లో పాల్గొను విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం రెట్టింపు అవుతుందన్నారు. గత బాలోత్సవంలో రోజు పది వేల మంది బాలబాలికలతో వేడుకలు నిర్వహించామని, ఈ సంవత్సరం అంతకన్నా అధికంగా విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ బాలోత్సవ్ ద్వారా తెలుగు సంస్కృతి, సాంప్రదాయం, విశిష్టత, ప్రాముఖ్యతను ముందు తరాలకు అందించవచ్చన్నారు. వీవీఐటీ ప్రిన్సిపల్ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వం, నైపుణ్యం పెంపొందించేందుకు వీవీఐటీ బాలోత్సవ్ దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు సాంస్కృతిక అంశాలతో పాటు, సాంకేతిక అంశాలలో కూడా బాలోత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నదన్నారు. కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ శాక్ విద్యార్థులు వలంటీర్లుగా చిన్నారులకు కావాల్సిన సాయం, సహకారం అందిస్తారన్నారు. బాలోత్సవ్ కన్వీనర్ కంచె గిరిబాబు మాట్లాడుతూ మూడు రోజులపాటు 20 అంశాల్లో 60 విభాగాలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి విభాగంలోను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మరో రెండు ప్రత్యేక బహుమతులు అందిస్తున్నామన్నారు. ఈ వేడుకలలో వక్తృత్వం, తెలుగు పద్యం, తెలుగులోనే మాట్లాడుదాం, శాస్త్రీయ, జానపద నృత్యం, సంగీతం వంటి సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ఈ వేడుకలకు విచ్చేయు వారికి ఉచిత వసతి, భోజన సౌకర్యము కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో పలువురు విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-నరసరావుపేట : ములకలూరు గ్రామంలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు గురువారం ప్రజా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబును గ్రామ నాయకులు, కార్యకర్తలు ఘనం గా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్ద నుండి వినతి పత్రాలను తీసుకున్నారు. గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కూటమి ప్రభుత్వం అధికారంలో చేపట్టిన నుండి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పెన్షన్ పెంపు, వికలాంగులకు 3 వేల నుండి 6 వేలకు పెంపు ట్రై సైకిల్స్ అందించడం, పేదలకు 5 రూపాయలకే భోజనం అందిస్తున్న అన్న క్యాంటీన్లను ప్రారంభించటం, సకాలంలో ఉద్యోగులకు జీతాలు అందించడం, గ్రామాలలో ఎన్నడూ లేని విధంగా గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం జల జీవన్ మిషన్ ద్వారా గ్రామాలలో ప్రతి ఇంటికి మంచినీరు అందించే కార్యక్రమం, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విజయవాడకు వచ్చిన వరదల నుండి ప్రజలను కాపాడుకోవడం, రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లను తీర్చిదిద్దే రోడ్ల మరమ్మతుల కార్యక్రమం, దీపావళి కానుకగా అక్క చెల్లెళ్లకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించటం, రాజధాని లేని రాష్ట్రానికి అమరావతిని పునః ప్రారంభించడం గత ప్రభుత్వంలో రాష్ట్రం నుండి పారిపోయిన పరిశ్రమలను తీసుకువరడమే కాకుండా కొత్త పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించి ఇదంతా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఎన్నికల ప్రతి హామీలను త్వరలోనే అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ నియోజకవర్గం కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

18యేళ్లు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరి: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 14వ తేదీ నుంచి ఎన్‌సీడీసీడీ 3.0 సర్వే ప్రారంభమవుతుందని, ఈ నేపథ్యంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, సీహెచ్ఓలు ప్రతి మంగళవారం, గురువారం, శుక్రవారాలలో ప్రతి ఇంటిని సందర్శించి వారానికి 45 ఇళ్లు చొప్పున 18 సంవత్సరాలు దాటిన పౌరులందరికీ రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ వంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డిఎంహెచ్ఓ)అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి ఆదేశించారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్ఓ కార్యాలయం నుంచి నగరంపాలెం మూడు బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా క్యాన్సర్ నివారణ చర్యలపై ప్లే కార్డులు పట్టుకుని క్యాన్సర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన వారందరికీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు పరీక్షలు చేస్తారన్నారు. అనుమానాస్పద క్యాన్సర్ కేసులను ప్రతి మంగళవారం, శుక్రవారంలలో ఆశా కార్యకర్తలు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందలి నాట్కో క్యాన్సర్ సెంటర్‌కు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. తీసుకెళ్ళిన అనంతరం అక్కడి డాక్టర్లు పరీక్షలు నిర్వహించి చికిత్స అందజేస్తారని డిఎంహెచ్ఓ వెల్లడించారు. ఈ ర్యాలీలో గుంటూరు మెడికల్ కాలేజ్ ఎస్పీఎం ప్రొఫెసర్ డాక్టర్ సీతారామ, డాక్టర్ సీహెచ్.రత్నమన్‌మోహన్, డీపీఎంఓ సుబ్బరాయణం, డీఎంఓ జయ ప్రసాద్, డెమో గిరిధర్, ఎన్‌సీడీ కన్సల్టెంట్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు హాజరుకాని విద్యార్థులపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: పాఠశాలలకు హాజరు కావాలని, డ్రాపవుట్స్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని పల్నాడు జిల్లా విద్యా శాఖాధికారి చంద్రకళ అన్నారు. మండలంలో మాచవరం ఎంపియుపి పాఠశాల, వి.రెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం జిల్లా విద్యా శాఖాధికారి చంద్రకళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలలలో విద్యార్థులు హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే తీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అదే విధంగా ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.బ్రహ్మేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోట్లూరు ఊరచెరువుకు వేలం

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని పోట్లూరులోని ఊరచెరువులో రెండేళ్లపాటు చేపల పెంపకానికి సంబందించిన బహిరంగ వేలం పాటను ఈవోపీఆర్డీ పొట్టేపాలెం సుగుణ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సచివాలయంలో నిర్వహించారు. వేలం పాటలో పాల్గొనేందుకు ఆరుగురు సభ్యులు ముందుగా రూ.50వేల చొప్పున ధరావతు చెల్లించారు. ప్రభుత్వ లీజు రేటు రూ.5.57లక్షలు ఉండగా వేలంపాటలో గ్రామానికి చెందిన రావి పెద్దబ్రహ్మయ్య రూ.8.30లక్షలకు దక్కించుకొన్నట్లు ఈవోపీఆర్డీ సుగుణ తెలిపారు. ఆమె మాట్లాడుతూ గుత్తేదారుడు మొదటి ఏడాది రూ.8.30లక్షలు, రెండో ఏడాది రూ.8.35 వేలను పంచాయతీకి జమ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలంపాట నగదులో పావుభాగాన్ని గుత్తేదారుడు గురువారం పంచాయతీ అధికారులకు జమ చేసినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని రెండు నెలల వ్యవధిలో చెల్లించాల్సి ఉందన్నారు. గ్రామంలోని గంగమ్మ చెరువుకు కూడా త్వరలో వేలంపాటను నిర్వహిస్తామన్నారు. గ్రామ సర్పంచ్ పోపూరి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి యాకోబు పాల్గొన్నారు.

నైపుణ్య గణన పారదర్శకంగా చేపట్టాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నైపుణ్య గణనను పారదర్శకంగా చేపట్టి సమాచారాన్ని యాప్ నందు నమోదు చేయాలని ఎంపీడీవో పేరుమీన శీతారామయ్య అన్నారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్స్ లక్ష్మీప్రసాద్, శిరీష్లు నైపుణ్య గణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ యువతకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేపడుతోందన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న ప్రతి ఒక్కరినీ సర్వే చేపట్టి డేటా సేకరించాలన్నారు. సర్వేలో ప్రధానంగా విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుత ఉపాధి వివరాలు, నైపుణ్యాలు తదితరాలకు సంబంధించి 85 రకాల ప్రశ్నలకు సమాచారం సేకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఆయా వ్యక్తుల విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తి తదితర వివరాలు నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఓ కటారపు రామారావు, జేఆర్పి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల విషయంలో విష ప్రచారం తగదు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలు పెంచారని విష ప్రచారం చేయటం వైసీపీ నేతలకు తగదని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న 201 -2024 మధ్య విద్యుత్ రంగం 1 లక్షా 29 వేల 5 వందల కోట్లు జగన్ రెడ్డి అప్పు చేశాడని, ఆ పాపమే ఇప్పుడు ప్రజల మీద గుదిబండగా మారిందని విమర్శించారు. జగన్ రెడ్డి తన అసమర్ధ విధానాలతో ప్రజల నడ్డి విరిచారని, ట్రూఅప్ చార్జీల పేరుతో అదనపు భారం మోపారన్నారు. జగన్ రెడ్డి తన పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన విషయము ఈ రోజు వైసీపీ నేతలు మరిచి, నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి, 2004 నాటికి మిగులు విద్యుత్ సాధించారని తెలిపారు. నేడు ఆ దిశగా నవ్యాంధ్రప్రదేశ్ అమరావతికి భవిష్యత్తులో నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా తాళ్లాయపాలెంలో రాష్ట్రంలోనే మొదటి జీఐఎస్ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించారన్నారు.

పంటల బీమా చేయించుకోవాలి

విశాలాంధ్ర-పొన్నూరు: ప్రతి రైతు పంటల బీమా ప్రీమియం చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని పొన్నూరు వ్యవసాయ సంచాలకులు రామకోటేశ్వరి పేర్కొన్నారు. పొన్నూరు మండలం మాచవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. పంటల బీమా ప్రీమియం రైతు సేవ కేంద్రాలలో చేయించుకోవాలని సూచించారు. వరికి అగ్గి తెగులు ఆశించే ప్రమాదం ఉందని రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

రహదారులకు మరమ్మతులు

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లు-దామరపల్లి ప్రధాన రహదారులకు మరమ్మతులు కొనసాగుతున్నాయి. రహదారులు అధ్వాన స్థితికి చేరటంతో స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ రహదారులను మనుగడలోనికి తీసుకొచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ నెల రెండున పొన్నెకల్లు గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో రహదారుల మరమ్మతుల విషయమై చర్చించారు. నాణ్యతతో కూడిన రహదారులను వేయాలని కాంట్రాక్టర్లను కోరారు. ఈ మేరకు పనులు కొనసాగుతున్నాయి. గోతులు, గుంతలమయంగా మారిన రహదారులకు మరమ్మతులు జరుగుతున్నాయి. రహదారులకు మోక్షం లభించింది.

బాలుడి అదృశ్యం

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లు జిల్లా పరిషత్తు హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న బాలుని అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. తాడికొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పొన్నెకల్లు ఎస్సీ కాలనీకి చెందిన 14 సంవత్సరాల దేవరపల్లి మహేష్ అనే బాలుడు ఈ నెల 2వ తేదీన అదృశమయ్యాడు. స్కూలుకి వెళ్లకపోవడంతో తల్లి మందలించటంతో ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. ఎంత వెతికినా బాలుడు కనిపించలేదు. ఈ మేరకు తండ్రి దేవరపల్లి వెంకట నరసయ్య స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఎవరికైనా ఆచూకీ లభిస్తే 8790330398కు తెలియపరచగలరని కోరారు.

ముమ్మరంగా ఆక్రమణల తొలగింపు: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లు, డ్రైన్ల మీద ఆక్రమణల తొలగింపు ముమ్మరంగా జరుగుతుందని, ఆక్రమణదార్లు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జీఎంసీ సిబ్బందే పూర్తి స్థాయిలో తొలగిస్తారని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టంచేశారు. గురువారం కమిషనర్ పట్టణ ప్రణాళిక అధికారులతో టెలి కాన్ఫరెన్స్‌లో ఆక్రమణల తొలగింపుపై పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రోడ్‌లో, గోరంట్ల మెయిన్ రోడ్, జీటీ రోడ్, నల్లపాడు రోడ్లలో ఆక్రమణలు తొలగిస్తున్నామన్నారు. నగరంలో ఒకసారి ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో తిరిగి ఆక్రమణలు జరగకుండా ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రైన్‌కి ముందర ఏ విధమైన ఆక్రమణలు ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు. అలాగే ఆక్రమణల తొలగింపు జరిగిన డ్రైన్లలో పూడిక తీత పనులు చేపట్టాలని, తీసిన పూడికను వెంటనే తరలించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజల ఆరోగ్యం కోసం సీపీఐ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆ పార్టీ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు. స్థానిక చాకలి గుంట కమ్యూనిస్టు బొమ్మల సెంటర్ సీపీఐ కార్యాలయం జీవీ కృష్ణారావు భవన్ వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర నేత్రాలయం వారి సహకారంతో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్యమే, మహాభాగ్యం కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరంలోని ప్రజల అనారోగ్య సమస్యలను పరిష్కరించడానికి సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి హాస్పటల్ వారి సహకారంతో నేత్రాల పరీక్షలు కంటి శుక్లాల ఆపరేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు. నగరంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు జి.సురేష్ బాబు, రావుల అంజిబాబు, చిన్నపోతుల విజయ్ కుమార్, శంకర కంటి హాస్పిటల్ క్యాంపు నిర్వాహకులు సైదులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు జన బాంధవుడు ఎన్జీ రంగా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్వాతంత్ర సమర యోధునిగా, ఆరు శతాబ్దాల సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా, గాంధీజీ, పటేల్, నేతాజీల వీరాభిమానిగా ముఖ్యంగా రైతు సమస్యలపై జీవితకాలం పోరాటం చేసి నాయకుడు అనే పేరును స్వాధీనం చేసుకున్న ఆచార్య ఎన్జీ రంగా జీవితం వర్తమాన భావితరాలకు స్ఫూర్తిదాయకమని ప్రముఖ సాహితీవేత్త రవీంద్రనాథ్ అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్జీ రంగా 124వ జయంతి వేడుకలు, సాహిత్య పురస్కార ప్రధానోత్సవ సభ 2024 స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పద్మావతి కళ్యాణ వేదికపై గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సాహితీవేత్త రవీంద్రనాథ్ పాల్గొన్నారు. సభకు అధ్యక్షులుగా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు వ్యవహరించగా పురస్కార గ్రంధ సమీక్ష డాక్టర్ వి.నాగ రాజ్యలక్ష్మి చేశారు.

కథల పోటీల్లో ప్రథమ బహుమతి 'బతుకు సేద్యం' రచయిత్రి శాంతి ప్రబోధ, ద్వితీయ బహుమతి పి.సుజాత 'పచ్చబొట్టు', విశిష్ట బహుమతి 'నీలంపు రాసి' రచయిత్రి చంద్రలతలను సత్కరించి నగదు పురస్కారం అందజేశారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు జ్యోతి ప్రజ్వలన గావించారు. స్వాగత వచనాలు డాక్టర్ కందిమల్ల సాంబశివరావు, సభా నిర్వహణ డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ, వందన సమర్పణ డాక్టర్ వెన్నిసెట్టి సింగారావు గావించారు. కార్యక్రమంలో పలువురు కవులు, రచయితలు, ఆచార్య ఎన్జీ రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలను సందర్శించిన ఎన్ఆర్ఐలు

విశాలాంధ్ర-పెదనందిపాడు: పెదనందిపాడు కళాశాలను ఎన్నారైలు డాక్టర్ దొడ్డపునేని బాబురావు, కానూరు శేషుబాబు, గుడిపూడి రాయుడులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ ఏ ఏ రంగాలలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయో వివరించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ల్యాప్టాప్‌లు ఉచితంగా అందజేస్తామని విద్యార్థులకు తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలపై కళాశాల పాలకవర్గ కమిటీని వారు అభినందించారు. ఎన్నారై లను కళాశాల పాలకవర్గం వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, సహకార దర్శి నర్రా బాలకృష్ణ, సభ్యులు దాసరి శేషగిరిరావు, దాసరి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ గుర్రం వీరరాఘవయ్య, పాతూరి శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని స్థానిక గణపతి నగర్‌లోని ఇందిరా నగర్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ హెల్త్ సెంటర్ వద్ద నుంచి ప్రారంభమైంది. ర్యాలీలో క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం, ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుంచి రక్ష అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష మాట్లాడారు. రాష్ట్రంలో ఏడాదిలో 70 వేల కొత్త క్యాన్సర్ కేసులు వస్తున్నాయని, వాటిలో 40 వేల మంది వరకు మరణిస్తున్నారన్నారు. క్యాన్సర్ గురించి స్క్రీనింగ్ చేసుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించడానికే ర్యాలీ ముఖ్య ఉద్దేశమన్నారు. పొగ, మద్యంకు దూరంగా ఉండాలన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేస్తూ మంచి ఆహారం తీసుకుంటూ బరువు నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. 14వ తేదీ నుంచి ఏఎన్ఎంలు, ఆశాలు ఇంటింటికి తిరిగి నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లపై స్క్రీనింగ్ చేస్తారని వారికి ప్రజలు సహకరించాలన్నారు. క్యాన్సర్ అనుమానిత కేసులను గుంటూరు జీజీహెచ్ క్యాన్సర్ విభాగానికి పంపించి పరీక్షలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ విష్ణు, ఏఎన్ఎంలు, ఆశాలు, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి 28వ వార్డు దళిత శిబిరానికి చెందిన రాజారత్నం మరియమ్మ అనే నిరుపేద దంపతులు అనారోగ్యం కారణంగా రోజువారి పనులు కూడా చేసుకోలేక తినడానికి తిండి లేక ఇబ్బందులుపడుతున్న విషయాన్ని వార్డు మాజీ కౌన్సిలర్ దిడ్ల సత్యానందం ద్వారా తెలుసుకున్న విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ స్వాతి ఆధ్వర్యంలో వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్ స్వాతి, తాళ్ల చెంచిరెడ్డి, ట్రస్ట్ వలంటీర్ నూతక్కి నాగబాబు, దిడ్ల సత్యానందం, కోపూరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం వద్దంటూ విద్యార్థుల ఆందోళన

విశాలాంధ్ర-దాచేపల్లి: కేసానపల్లి వెళ్ళే రోడ్డు మార్గంలో కొత్తగా పెట్టిన మద్యం దుకాణం ఇక్కడ మాకు వద్దని సమీపంలోని ఓ ప్రైవేట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం రోడ్డెక్కారు. పాఠశాలకు కూతవేటు దూరంలో ఏర్పాటు చేసిన ఈ మద్యం దుకాణాన్ని తక్షణమే తీసివేయాలని వారంతా ధర్నా నిర్వహించారు. లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇదే దుకాణాన్ని ఇటీవల రైల్వే ట్రాక్ సమీపంలో పెట్టినప్పుడు కూడా మహిళలు నిరసన ప్రదర్శన చేశారు. దాంతో ఆ నిర్వాహకులు అక్కడ నుంచి తీసి మళ్లీ ఇక్కడ పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా దుకాణం పెట్టిన దగ్గర్లోనే ఉన్నత పాఠశాల ఉంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు దుకాణం దగ్గరకు వెళ్లి రోడ్డుపై బైఠాయించారు. మద్యం దుకాణాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు.

బెంచీలు బహుకరించిన పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర- నూజెండ్ల : మండలంలోని సీతారామపురం గ్రామంలో గల ఎస్‌వీఎస్‌సీ ఉన్నత పాఠశాలకు చెందిన 1997-98 10వ తరగతి పూర్వ విద్యార్థులు దాదాపుగా లక్ష రూపాయలు విలువ చేసే విద్యార్థులు కూర్చొనుటకు 16 బెంచీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు శిష్టా కామేశ్వరావు శర్మ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పూర్వ విద్యార్థులను అభినందించారు. ఇలా దాతల సహకారం చేసిన పుడు పాఠశాలలో బాగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

లా సెట్ అడ్మిషన్ల రిపోర్టింగ్ గడువు పెంపు

విశాలాంధ్ర-మంగళగిరి: ఏపీ లా సెట్ 2024 ప్రవేశాలకు సంబంధించి సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలలో రిపోర్ట్ చేసే గడువు తేదీని ఒక రోజు పొడిగించినట్లు లా సెట్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ బి.సత్య నారాయణ తెలిపారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 7వ తేదీతో ముగిసిందని, విద్యార్థుల కోరిక మేరకు 8వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఎవరైన లా సెట్ విద్యార్థులు కళాశాలల్లో రిపోర్ట్ చేయనట్లయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఏపీ లా సెట్ వెబ్ సైట్‌ను చూడాలని సత్యన్నారాయణ పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఆచార్య ఎంజి రంగా 124 వ జయంతి, డాక్టర్ చింత కోటేశ్వరరావు జయంతి సందర్భంగా గాయత్రీ నగర్ వినయ్ అపార్ట్మెంట్ లో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఆచార్య ఎంజి రంగా, డాక్టర్ చింత రంగధామరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చింతా రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. బిపి, షుగర్, కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గోగినేని ధనశేఖర్, కొల్లి అజయ్ రమాకాంత్, మాట్లాడుతూ ఆచార్య ఎంజి రంగా 124 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని లక్ష్మి ఫౌండేషన్ సహకారం అందించారని అన్నారు. చింత రంగధామరావు సోదరులు చింతా కోటేశ్వరరావు వైద్య రంగంలో అగ్రగణ్యులు అని వైద్య సేవలు అందించారని చెప్పారు. . వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ గా పని చేస్తూనే దేశంలో లెప్రసి ని అరికట్టడం లో ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. లెప్రసీని అరికట్టడంలో విజయం సాధించడంతో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచన మేరకు ఆయన 120 దేశాలు తిరిగి లెప్రసి నిర్మూలనకు విశేష కృషి చేశారన్నారు.. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ప్రతినిధులు కోగంటి ప్రసాద్, వేమూరి కాళీ కృష్ణదేవరపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై దృష్టిపెట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ: విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై దృష్టి పెట్టి దేశాభివృద్ధికి తోడ్పడాలని మారిస్ స్టెల్లా కళాశాల డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జి.లిటిల్ ఫ్లవర్ అన్నారు. భౌతికశాస్త్రవేత్త మేరీ క్యూరీ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రా లయోలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మేరీ క్యూరీ జీవిత చరిత్ర, రేడియో ధార్మికతలో ఆమె చేసిన పరిశోధనల గురించి విద్యార్థులకు వివరించారు. నేడు కొత్త కొత్త వ్యాధులు ప్రబలుతున్న పరిస్థితుల్లో సాంకేతికను ఉపయోగించిన వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సాయికృష్ణ కొల్లూరు మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండ ఎలాంటి ఆహారపు అలవాట్లు పెంపొందించుకోవాలని ఒకవేళ వస్తే ఎలా జయించాలి అనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జోజి, అసిస్టెంట్ డైరెక్టర్ బాల స్వామి, డాక్టర్ ఓ.మమేష్ తదితరులు పాల్గొన్నారు.

9 నుండి ఎంఎస్ఎంలో మోంట్ జెనిత్ క్రీడా పోటీలు

- హాజరుకానున్న 1500 మంది విద్యార్థులు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: పాఠశాల స్థాయి నుండే విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో ఈనెల 9వ తేదీ నుండి మూడు రోజుల పాటు పటమట ఎస్ఎస్ఎం పబ్లిక్స్కూల్ నందు ' మోంట్ జెనిత్- 2024" పేరుతో 35వ జాతీయ మోంట్ ఫోర్ట్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ను నిర్వహించనున్నట్లు ఎస్.ఎస్.ఎం పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి తెలిపారు. పటమటలోని ఎస్ఎస్ఎం పాఠశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ నందు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈస్పోర్ట్స్ మీట్ నందు దేశంలోని వివిధ రాష్ట్రాలలోని మోంట్ ఫోర్ట్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించి 3300 పాఠశాలల నుండి సుమారు 1500 మంది విద్యార్థులు వివిధ క్రీడ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. బాస్కెట్బాల్, ఖో ఖో, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల నిర్వహణకు క్రీడారంగంలో నిపుణులైన కోచ్ల పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు. పోటీలను ఈనెల 9వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తారన్నారు. 11వ తేదీన సోమవారం సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందచేస్తారని తెలిపారు. పోటీల ప్రారంభ సభకు హైదరాబాద్ ప్రావిన్సీ ప్రావిన్షియల్ సుపీరియర్ రెవరెంట్ బ్రదర్ పైన్ అలెక్స్, హైదరాబాద్ ప్రావిన్సీ ఎడ్యుకేషన్ కన్వీనర్ రెవరెంట్ బ్రదర్ సంతోష్ కుమార్,పూణే ప్రావిన్సీ ఎడ్యుకేషన్ కమీషన్ కన్వీనర్ బ్రదర్పాజన్ ఆంటోని అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ముగింపు కార్యక్రమానికి విజయ వాడ బిషప్ మోస్ట్ రెవరెంట్ జోసఫ్ రాజారావు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. విలేకరుల సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్బాలారెడ్డి, కరస్పాండెంట్ బ్రదర్ మాంటి పాల్గొన్నారు.

భారతదేశంలో అమెజాన్ క్రియేటర్ సెంట్రల్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): భారతదేశంలో క్రియేటర్ సెంట్రల్ను ప్రారంభించినట్లు అమెజాన్.ఇన్ ప్రకటించింది. ఇది కంటెంట్ క్రియేటర్లను శక్తివంతం చేయడానికి రూపొందించబడిన ఒక సమగ్ర వేదిక. కంటెంట్ సృష్టి ప్రక్రియను క్రియేటర్ సెంట్రల్ క్రమబద్ధీకరిస్తుంది. సాంకేతిక సంక్లిష్టతలపై కాకుండా క్రియేటర్లు తమ సృజనాత్మకతపై దృష్టి పెట్టేందుకు వీలుగా సులభంగా తెలుసుకునే వర్క్ఫ్లోలు, అంకితమైన స్టోర్ ను అందజేస్తుంది. క్రియేటర్ సెంట్రల్తో, కంటెంట్ క్రియేటర్లు అమెజాన్.ఇన్లో తమ కంటెంట్ను సులభంగా ఉత్పత్తి చేయడంతో చేసి, ప్రచారం చేస్తూ లక్షలాది మంది షాపర్లను చేరుకో వచ్చు. క్రియేటర్ సెంట్రల్ తదుపరి కొన్ని వారాల్లో అమెజాన్ ఇన్ఫ్లుయెన్సర్ ప్రోగ్రామ్తో అనుబంధించబడిన 50 వేల మంది క్రియేటర్లకు అందించబడుతుంది.

ఐకానిక్ ఆహార శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చిన కేఎఫ్సీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): తమ తాజా క్యాంపెయిన్లో కూడా కేఎఫ్సీ టేస్ట్ ది ఎపిక్ అని చెబుతోంది. దాదాపు మూడు దశాబ్దాలుగా, కేఎఫ్సీ ఫింగర్ లికిన్ చక్కని క్రిస్పీ చికెన్తో దేశవ్యాప్తంగా అభిమానులను ఆనందపరుస్తోంది. ఈ నవంబరులో కేఎఫ్సీ అత్యధికంగా విక్రయం అవుతున్న తన ఆహార ఉత్పత్తుల శ్రేణితో వేడుక చేసుకునేందుకు ఫ్యాన్ ఫ్యావరేట్స్- ఐకానిక్ హాట్, క్రిస్పీ చికెన్, హాట్ వింగ్స్ నుంచి బోన్లెస్ చికెన్ పాప్కార్న్, పెరి-పెరి బోన్లెస్ చికెన్ స్ట్రిప్స్, వివిధ రకాల జింగర్ బర్గర్లు, రోల్స్, మరెన్నింటినో అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతదేశ వ్యాప్తంగా ఉన్న వినియోగదారులు కేఎఫ్సీసిగ్నేచర్ మెను ఐటెమ్ల అత్యుత్తమ రుచి, సాటిలేని క్రంచ్తో టేస్ట్ ది ఎపిక్ రుచిని ఆస్వాదించవచ్చు.

సామ్సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6లపై పండుగ ఆఫర్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, తమ అత్యంత ప్రజాదరణ పొందిన ఆరవ తరం ఫోల్డబుల్ స్మార్ట్ఫోన్లు గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6పై అద్భుతమైన రీతిలో పరిమిత కాల ఆఫర్లను ప్రకటించింది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6ని కొనుగోలు చేసే వినియోగదారులు 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐతో పాటుగా రూ. 1,44,999 కంటే తక్కువ ధరకే స్మార్ట్ఫోన్ను పొందుతారు. అదేవిధంగా, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6ని కొనుగోలు చేసే వినియోగదారులు పరిమిత కాలపు పండుగ ఆఫర్లో భాగంగా 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐతో పరికరాన్ని కేవలం రూ. 89,999కి పొందుతారు. గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6ను రూ. 2500 నుండి, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6ను రూ. 4028తో ప్రారంభమయ్యే సౌకర్యవంతమైన ఈఎంఐ అవకాశాల ద్వారా కొనుగోలు చేయవచ్చు.

విద్యార్థుల ఎదుగుదలకు క్రీడలు దోహదం

విశాలాంధ్ర-విజయవాడ: చదువుకునే పిల్లలు శారీరక, మానసిక ఎదుగుదలకు క్రీడలు దోహదం చేస్తాయని శ్రీచైతన్య కళాశాల (రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్ ఎగ్జిక్యూటివ్ డీన్ గుంటూరు హరిబాబు అన్నారు. కళాశాలకు చెందిన సంతోష్సింగ్ రాజ్పురోహిత్ జాతీయ స్థాయిలో కరాటే ఛాంపియన్ షిప్లో ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా కళాశాలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి సంతోష్ సింగ్ కుమితె విభాగంలో స్వర్ణపతకం సాధించటం గర్వకారణ అన్నారు. ఈ నెల 3వ తేదీన విజయవాడలో చెన్నుపటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 23వ జాతీయ స్థాయి పోటీలు జరిగాయని తెలిపారు. సంతోష్ సింగ్ భవిష్యత్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. సంతోష్సింగ్ని అభినందించిన వారిలో కళాశాల డే స్కాలర్ డీన్ టి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ నిజాంపట్నం గోకర్ణేశ్వరరావు తదితరులు ఉన్నారు.

విజయవంతంగా గుండె ఆర్టీరియల్ స్విచ్ ఆపరేషన్

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్: ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లాకు చెందిన నాలుగు ఐదు నెలల వయసు కలిగిన ఇద్దరు శిశువులు బేబీ ఆఫ్ మమతా నాయక్, బేబీ ఆఫ్ పూజా రవుల ఒడిశాలోని రమేష్ హాస్పిటల్స్ అవుట్ రీచ్ సెంటర్ కు తీసుకుని రాగా పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్.వాసుదేవ్ ఆ శిశువులను పరీక్షించి గుండె స్కానింగ్ నిర్వహించగా గుండె ధమనుల అమరిక అపసవ్య దిశలో ఉండటం వలన ట్రాన్స్ పొజిషన్ ఆఫ్ గ్రేట్ ఆర్టరీస్ అనే వ్యాధి బయటపడిరది. సాధారణంగా మానవ శరీరంలో ఆక్సిజన్ 95 నుంచి 100 శాతం వరకు ఉంటుంది కానీ వీరిలో 55 నుంచి 65 శాతం మాత్రమే వుంది. ఇటువంటి పరిస్థితుల్లో చేసే ఆపరేషన్ ను "లేట్ ఆర్టీరియల్ స్విచ్ ఆపరేషన్" అంటారు. ఇటువంటి పరిస్థితుల్లో చేసే ఆపరేషన్లు విజయవంతం అయ్యే రేటు చాలా తక్కువ గా ఉంటుంది. రమేష్ హాస్పిటల్స్ పీడియాట్రిక్ కార్డియాలజీ వైద్య బృందం ఈ సమస్యకు శస్త్ర చికిత్స పరిష్కారంగా సూచించి ఇటువంటి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్న రమేష్ హాస్పిటల్స్ ప్రముఖ పిల్లల, పెద్దల గుండె శస్త్ర చికిత్సా నిపుణులు డాక్టర్.చిగురుపాటి భరత్ సిద్ధార్థ్ కు రిఫర్ చేసారు. క్లిష్టతరమైన ఈ ఆపరేషన్ ను డాక్టర్.భరత్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఇటువంటి లేటుగా స్విచ్ ఆపరేషన్ చేసిన వారిలో ఆపరేషన్ విజయవంతమై ప్రస్తుతానికి జీవించి వున్నవారు 50 లోపు మంది మాత్రమే ఉన్నారని వైద్య బృందం తెలియ చేసింది. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ సంక్లిష్ట జన్యుపరమైన గుండె లోపాలతో పుట్టిన చిన్నారులకు చికిత్స అందించడం అనేది అత్యంత సమన్వయంతో కూడిన అనుభవజ్ఞులైన పీడియాట్రిక్ కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ మరియు వాస్కులర్ సర్జరీ,అనస్థీషియాలజీ, నర్సింగ్ మరియు సహాయక సిబ్బంది యొక్క సమిష్టి కృషి ఫలితంతో మాత్రమే విజయవంతం అవుతాయని ఈ సందర్భంగా క్లిష్టమైన వైద్య చికిత్సను అందించిన చిన్న పిల్లల గుండె వ్యాధి నిపుణుల వైద్య బృందాన్ని అభినందించారు. నైజీరియా, కాంబోడియా, టర్కీ, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ నుంచి వచ్చిన పిల్లలకు విజయవంతంగా గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించామని అదే తరహాలో ఒడిషా రాష్ట్రానికి చెందిన గంజాం జిల్లాకు చెందిన ఈ ఇద్దరు శిశువులు కోలుకొని మంచి ఆరోగ్యంతో తిరిగి వెళుతున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్.నాదెళ్ల గిరిబాబు,చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్.వాసుదేవ్, డాక్టర్.జ్యోతి ప్రకాష్, డాక్టర్.కత్తుల అనూష , గుండె శస్త్ర చికిత్సా వైద్య నిపుణులు డాక్టర్.చిగురుపాటి భరత్ సిద్ధార్థ్ మత్తు వైద్య నిపుణులు డాక్టర్.పవన్ పాల్గొన్నారు.